తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
మంగళవారం
25 ఆగస్టు 2026
పేజీలు : 08
Follow :






# ప్రజావాణి అంతా డొల్లా

## పెదవి విరుస్తున్న ఫిర్యాదు దారులు

## సిఎంసి పరిధి మాదాపూర్‌లో మరీ అద్వాన్నం

- ఫిర్యాదు చేసినా అధికారుల అలసత్వంతో రెండు నిండు ప్రాణాలు బలి
- అన్ని తానై అక్రమాలను పెంచి పోషిస్తున్న సర్కిల్ ఉన్నతాధికారి!?

**శేరిలింగంపల్లి, ఆగస్టు 24 (జనంసాక్షి) :**
సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రజావాణి కార్యక్రమం ఫిర్యాదుదారులు, స్థానికులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. సాక్షాత్తు సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ కు ఆలవాలమైన మాదాపూర్ సర్కిల్ పరిధిలోనే ప్రజావాణి కార్యక్రమం ఎక్కడా అమలుకు నోచుకుంటున్న దాఖలాలు లేవని అర్జీదారులు దుమ్మెత్తి పోస్తున్నారు. మీడియాకు, బాహ్య ప్రపంచానికి పూర్తిగా తప్పుడు సమాచారం అందిస్తూ లోపల మాత్రం అవినీతితో అంట కాగుతూ ఓవైపు కోట్ల రూపాయల ప్రజాధనాన్ని కొల్లగొడుతూనే మరోవైపు ఎంతో మంది అమాయకుల జీవితాలను బుగ్గిపాలు చేస్తున్న మాదాపూర్ సర్కిల్ అధికారులు పరోక్షంగా సిఎంసి అలసత్వానికి అద్దం పడుతున్నారని పరిసర ప్రాంతాల ప్రజలు తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు.

**ప్రజావాణి ఫిర్యాదులు గాలికి... కోట్ల రూపాయలు ఉన్నతాధికారుల జేబుల్లోకి**

నగరమంతా ప్రజావాణి ఫిర్యాదులకు విశేషణ ఆదరణను అందుకుంటున్న తరుణంలో సిఎంసి పరిధిలో మాత్రం ప్రజావాణి

లోపలి పేజిలో

### అంజయ్య నగర్ అక్రమాలపై గతంలోనే ప్రతిపక్షాల ఫిర్యాదు

శేరిలింగంపల్లి నియోజకవర్గం మాదాపూర్ సర్కిల్ పరిధిలోని అంజయ్య నగర్ లో కేవలం 50 గజాల స్థలంలోనే స్టిల్ ప్లస్ 6, స్టిల్ ప్లస్ 7 అంతస్తుల నిర్మాణాన్ని చేపడుతున్న విషయాన్ని గతంలోని బిజెపి సహా ఇతర ప్రతిపక్షాలు సాక్షాత్తు ప్రజావాణి కార్యక్రమం ద్వారానే అధికారుల దృష్టికి తీసుకెళ్లగా ఏ ఒక్కరు స్పందించలేదని, వాడి విషయంలో ఒకరిద్దరు అధికారులు స్పందించడానికి ప్రయత్నించినా సదరు ఉన్నతాధికారి తన పలుకుబడితో వారిని తొక్కిపెట్టి తెర వెనక పూర్తిస్థాయి మద్దతును అందించడంతోనే అంజయ్య నగర్ ఆగడాలకు అడ్డు లేకుండా పోయిందని స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



## మొయినాబాద్ టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో 500 గొడుగుల పంపిణీ

- తెలంగాణ రక్షణ సేన పార్టీ అందరికీ రక్షణగా ఉంటుంది.
- టిఆర్ఎస్ పార్టీ చేవేళ్ల నియోజకవర్గ ఇంచార్జి బేగరి రాజు

**మొయినాబాద్ ఆగస్టు 24 జనం సాక్షి :**
ఆర్ఎస్ పార్టీ మొయినాబాద్ మండల అధ్యక్షులు మేకగూడెం బిక్షపతి ఆధ్వర్యంలో సోమవారం నాడు తోల్కట్ట,ఎత్ బార్ పల్లి, నక్కలపల్లి, గ్రామాలలో 500 గొడుగుల పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా టిఆర్ఎస్ పార్టీ చేవేళ్ల నియోజవర్గం ఇన్చార్జి బేగరి రాజు, టిఆర్ఎస్ పార్టీ

లోపలి పేజిలో



## నూతన టీపీసీసీ మైనారిటీ రాష్ట్ర కన్వీనర్ ఖలేద్ సైఫుల్లాకు ఘన సన్మానం

అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి

## పట్టాలిచ్చారు-పొజిషన్ మరిచారు

- మండలంలోని సర్వే నెంబర్ 6,7 లో పట్టాలు పొందిన వారికి ఇండ్ల స్థలాలు చూపించాలి
- ఎమ్మార్వోకు వినతి పత్రం అందించిన బిజెపి నాయకులు



లోపలి పేజిలో



తెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి విదేశీ పర్యటన ముగించుకొని వస్తున్న సందర్భంలో రాష్ట్ర ప్రోటోకాల్ కోఆర్డినేషన్ వైస్ చైర్మన్ బొంగునూరి కిషోర్ రెడ్డి సోమవారం ముఖ్యమంత్రికి స్వాగతం పలికారు.
నిజాంపేట్ ఆగస్టు 25 జనం సాక్షి

## పంచనమా ఫారం నందిగామది..

# పంచనమా ఫరూఖ్ నగర్‌ది


## ఇది రెవెన్యూ అధికారుల తీరు..

### పంచనామలో రెవెన్యూ అధికారుల చేతివాటం

- ఆర్టిఐ ద్వారా ఆర్ఐ పంచనామా వెలుగులోకి
- ఇద్దరు కుమారులుంటే ఒక్కరికే విరాసత్
- 6నెలల నుండి తహసీల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్న బాధితులు
- నియోజకవర్గంలో తిష్టవేసిన రెవెన్యూ అధికారులు
- ఏండ్లు గడుస్తున్నా షాద్ నగర్ ను వదలని వైనం



**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి (జనంసాక్షి) :**
రంగారెడ్డి జిల్లా ఫరూఖ్ నగర్ మండలం దేవునిబండ తాండకు చెందిన కాట్రావత్ రామ్ సింగ్ 19/9/2024లో చనిపోయాడు ఆయనకు ఇద్దరు కుమారులు పెద్ద కుమారుడు కాట్రవత్ చందర్ చిన్న కుమారుడు కాట్రవత్ సురేష్ తండ్రి మరణం తర్వాత చట్ట ప్రకారం తల్లికి విరాసత్ కావాల్సిన ఆస్తిని పెద్ద కుమారుడు చందర్‌కు తెలియకుండా చిన్న కుమారుడు సురేష్ అప్పటి ఫరూఖ్ నగర్ మండల ఆర్ఐ రోజా ప్రస్తుతం కేశంపేట ఎమ్మార్వో కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న అధికారి పంచానమా నిర్వహించారు పంచనామ రిపోర్టులో చట్ట ప్రకారం ఇద్దరు కుమారుల పేర్లు ఉండాల్సి ఉండగా పెద్ద కుమారుడు చందర్ పేరు



లోపలి పేజిలో

## మోమిన్ పెట ప్రజావాణిలో ఒకే ఒక ఫిర్యాదు



**మోమిన్ పేట ఆగస్టు 24,( జనం సాక్షి) :** మోమిన్ పెట ప్రజావాణిలో ఒకే ఒక ఫిర్యాదు ,వచ్చినట్లు ఎంపీడీవో రాజ మల్లయ్య, తహసిల్దార్ మునిరుద్దీన్, తెలిపారు, సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ప్రతి సోమవారం ప్రజావాణి జరుగుతుందని వారు తెలిపారు ఈ సందర్భంగా ఎంపీడీవో రాజ మల్లయ్య మాట్లాడుతూ ,మండల పరిధిలోని ఆయా గ్రామాల ప్రజలు సమస్యలు ఏమైనా ఉంటే ప్రజావాణిలో ఫిర్యాదు చేయాలన్నారు, వచ్చిన ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించబడతాయన్నారు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ సంజయ్ కుమార్, ఎంఈఓ నరసింహులు, ఏపీఎం మధు కర్ ,ఏవో రామకృష్ణారెడ్డి, ఆయాశాఖల, అధికారులు పాల్గొన్నారు

## యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడిపై రమేష్ నాయక్ ఆరోపణలు



**హయత్‌నగర్, ఆగస్టు 24 (జనం సాక్షి):**తనపై తప్పుడు ఆరోపణలు చేయిస్తూ మానసికంగా వేధిస్తున్నారని సాహెబ్‌నగర్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు కేతావత్ రమేష్ నాయక్ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివచరణ్ రెడ్డి, ఆయన తండ్రి ప్రభాకర్ రెడ్డిపై ఆరోపణలు చేశారు.సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రమేష్ నాయక్ మాట్లాడుతూ, తనను అప్రతిష్టపాలు చేసేలా విద్యా రెడ్డితో ఆరోపణలు చేయించారని అన్నారు. తాను 16 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీలో సామాన్య కార్యకర్తగా పని చేస్తున్నానని, పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం పలు ఎన్నికల్లో ప్రచారం నిర్వహించానని తెలిపారు. తాను ఎస్టీ, లంబాడ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిననే కారణంతో తనపై కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. గతంలో తనపై నమోదైన కేసును ఆధారాలు లేవని కోర్టు కొట్టివేసిందని, అయినప్పటికీ ఆ కేసును ప్రస్తావిస్తూ తనపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని పేర్కొన్నారు. తనపై చేసిన ఆరోపణలకు ఆధారాలు చూపించాలని డిమాండ్ చేసిన రమేష్ నాయక్, ఈ వ్యవహారంపై వనస్థలిపురం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. తనకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తానని, అవసరమైతే ఢిల్లీ వెళ్లి యూత్ కాంగ్రెస్ జాతీయ కార్యాలయం ఎదుట నిరసన చేపడతానని అన్నారు. తనకు న్యాయం చేయకపోతే గిరిజన, లంబాడ వర్గాల ప్రజలతో కలిసి ఆందోళనలు చేపడతామని రమేష్ నాయక్ హెచ్చరించారు.

## సారంపల్లి మల్లారెడ్డికి సీపీఎం ఘన నివాళి



**హయత్‌నగర్, ఆగస్టు 24 (జనం సాక్షి):**రైతు ఉద్యమ చరిత్రలో సారంపల్లి మల్లారెడ్డి పోరాటాలు చిరస్థాయిగా నిలిచిపోతాయని సీపీఎం హయత్‌నగర్ సర్కిల్ కమిటీ నాయకులు అన్నారు. సారంపల్లి మల్లారెడ్డి మృతికి సంతాపంగా సీపీఎం హయత్‌నగర్ సర్కిల్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రద్ధాంజలి కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా సీపీఎం సర్కిల్ కార్యదర్శి కీసరి నర్సిరెడ్డి మాట్లాడుతూ, సారంపల్లి మల్లారెడ్డి తన జీవితాన్ని పూర్తిగా ప్రజా ఉద్యమాలకు అంకితం చేశారని అన్నారు. రైతాంగ సమస్యలపై ఆయన నిర్వహించిన పోరాటాలు రైతు ఉద్యమ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఆయన చేసిన కృషి మరువలేనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు ముషం నరహరి, పబ్బు సత్యనారాయణ గౌడ్, పగిళ్ల శ్రీనివాస్, కుంభం జనార్దన్, నరసింహ, శ్రీరామ్ మూర్తి, గోవిందు తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం సోదరి సోదరీమణులందరూ ఎలాంటి గొడవలు లేకుండా ప్రశాంతంగా మిలాద్-ఉన్-నబీ పండగను జరుపుకోవాలి

## మోమిన్ పేట్ సీఐ వెంకట్



**నవాబుపేట్ ఆగస్టు 24( జనం సాక్షి):**నవాబుపేట్ మండల పరిధిలోని వివిధ గ్రామాలలో మైనార్టీ సోదరి సోదరమండలంతా సోదర భావంతో గొడవలు జరగకుండా స్నేహభావంతో ముస్లిం సోదరులు అందరూ మిలాద్-ఉన్-నబీ పండుగను శాంతియుత, ప్రశాంత వాతావరణంలో, సోదరభావంతో జరుపుకోవాల మోమిన్పేట్ ని సీఐ వెంకట్ తెలిపారు.సోమవారం నవాబ్ పేట్ పోలీస్ స్టేషన్లోలో ఎస్సై గిరి ఆధ్వర్యంలో స్థానిక ముస్లిం మత పెద్దలు, ప్రజాప్రతినిధులు,శాంతి కమిటీ సభ్యులతో ప్రత్యేక సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి సీఐ వెంకట్ హాజరై మాట్లాడారు.మిలాద్-ఉన్-నబీసందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకుతావులేకుండా ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని కోరారు.మిలాద్-ఉన్-నబీ ర్యాలీకి అనుమతి లేదని,ఎవరైనానిర్వహించాలి అనుకుంటే పోలీసువారి ముందస్తు అనుమతి కచ్చితంగా తీసుకోవాలని అన్నారు.సోషల్మీడియాలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే విధంగా తప్పుడు ప్రచారాలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మోమిన్ పేట్ ఎస్సై భరత్ భూషణ్, మర్పల్లి ఎస్సై రాహుఫ్, సిబ్బంది, వివిధ గ్రామాల ముస్లిం సోదరులుమత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి వ్యక్తికీ ఒక మొక్క

## అటవీ,పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ వన మహోత్సవాన్ని జయప్రదం చేయాలి




**రంగారెడ్డి, ఆగస్టు 24 (జనంసాక్షి):**ప్రతి వ్యక్తి, ప్రతి ఇంటికి ఒక మొక్క అందించేలా విస్తృతంగా వన మహోత్సవ కార్యక్రమాలు చేపట్టాలని అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ తెలిపారు. వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటి వరకు 56.46 శాతం మొక్కల పెంపకం పూర్తయిందని చెప్పారు. ఈ నెల 25న నిర్వహించనున్న వనమహోత్సవం కార్యక్రమం అమలుపై సోమవారం మంత్రి కొండా సురేఖ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ నెల 23 నాటికి రంగారెడ్డి జిల్లాలో 78.540 లక్షల మొక్కలు నాటే లక్ష్యానికి గాను 45.287 లక్షల మొక్కలు నాటి 57.66 శాతం సాధన నమోదైనట్లు జిల్లా అధికారులు మంత్రి దృష్టికి తెచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా 1606.286 లక్షల మొక్కల లక్ష్యానికి గాను 906.853 లక్షల మొక్కలు నాటి 56.46శాతం సాధన నమోదైందనీ మంత్రి వివరించారు. ఈ నెల 25న నిర్వహించనున్న వన మహోత్సవ కార్యక్రమాన్ని పెద్దఎత్తున నిర్వహించి, "ఒక్క వ్యక్తికి ఒక మొక్క -- ఒక్క ఇంటికి ఒక మొక్క" అనే విధంగా ప్రజల భాగస్వామ్యంతో మొక్కలు నాటేందుకు విస్తృతం చేయాలని సూచించారు.ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలతో పాటు సమస్త ప్రజలను భాగస్వామ్యం చేయాలని ఆదేశించారు. దీనివల్ల పర్యావరణ పరిరక్షణతో పాటు సంప్రదాయంగా ప్రాధాన్యత కలిగిన వృక్ష జాతులను సంరక్షించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు.ఆరోగ్యకరమైన, నాణ్యమైన మొక్కల పంపిణీఅన్ని నర్సరీల్లో తగినంత మొక్కలు అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రజలకు ఆరోగ్యకరమైన, నాణ్యమైన మొక్కలను మాత్రమే పంపిణీ చేసి నాటించాలని ఆదేశించారు. మొక్కల సేకరణ, రవాణా, గుంతల ఏర్పాటు, నాటడం, అనంతరం నీటి వసతి కల్పించడం వంటి అన్ని ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని సూచించారు.ఈ సీజన్‌లో తక్కువ వర్షపాతం నమోదైన నేపథ్యంలో మొక్కల పెంపకంతో పాటు భూగర్భ జలాల పెంపుపై కూడా ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. నీటి సంరక్షణకు అనువైన ప్రాంతాలను గుర్తించి, అక్కడ నీటి నిల్వ, భూగర్భ జలాల పెంపునకు అవసరమైన గుంతలు, ఇతర చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ కే. కిరణ్మయి, జిల్లా అటవీ అధికారి శివ ఆశిష్ సింగ్, జెడ్పీ సీఈఓ కృష్ణారెడ్డి, డిపిఓ సురేష్ మోహన్, పరిశ్రమల శాఖ అధికారి శ్రీలక్ష్మి, డి. ఈ.ఓ వెంకటేశ్వర్లు, వ్యవసాయ శాఖ అధికారి సుజాత, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# నందివనపర్తి 8వ వార్డులో తీవ్ర నీటి సమస్య ప్రజావాణిలో ఫిర్యాదు

## తక్షణమే పరిష్కరించాలని ఎంపీడీవోకు వినతి




**యాచారం,ఆగష్టు 24(జనం సాక్షి ):** మండలంలోని నంది వనపర్తి గ్రామం 8వ వార్డులో నెలకొన్న తీవ్ర నీటి సమస్యను పరిష్కరించాలని వార్డు సభ్యురాలు కొండాపురం సుష్మా శ్రీశైలం కోరారు. ఈ మేరకు సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఎంపీడీవో రాధారానికి వినతిపత్రం అందజేశారు. వార్డులో ప్రజలు తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, నీటి సరఫరా సక్రమంగా లేకపోవడంతో రోజువారీ అవసరాలకు కూడా నీరు అందక అవస్థలు పడుతున్నారని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా వార్డు సభ్యురాలు కొండాపురం సుష్మా శ్రీశైలం మాట్లాడుతూ.. 8వ వార్డులో కొంతకాలంగా నీటి సమస్య తీవ్రంగా ఉందని, పలుమార్లు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ సమస్య పూర్తిస్థాయిలో పరిష్కారం కాలేదని తెలిపారు. వేసవి కాలం ముగిసినప్పటికీ నీటి ఇబ్బందులు కొనసాగుతుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ముఖ్యంగా మహిళలు, వృద్ధులు, చిన్నారులు నీటి కోసం ఇబ్బందులు పడుతున్నారని, దూర ప్రాంతాలకు వెళ్లి నీటిని తెచ్చుకోవాల్సిన పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. తాగునీటి సమస్యతో పాటు ఇంటి అవసరాలకు కూడా సరిపడా నీరు అందక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. వార్డులో నీటి సరఫరా వ్యవస్థను అధికారులు పరిశీలించి, లోపాలను గుర్తించి వెంటనే మరమ్మతులు చేపట్టాలని కోరారు. అవసరమైన చోట్ల పైప్‌లైన్ మరమ్మతులు, నీటి ట్యాంకుల ద్వారా సరఫరా వంటి ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల ప్రాథమిక అవసరమైన తాగునీటి సమస్యపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని అధికారులు తక్షణమే స్పందించి 8వ వార్డులో నీటి సమస్యను పరిష్కరించాలని, భవిష్యత్‌లో ఇలాంటి సమస్యలు పునరావృతం కాకుండా శాశ్వత చర్యలు చేపట్టాలని కొండాపురం సుష్మా శ్రీశైలం కోరారు.

# గత ప్రభుత్వంలో అభివృద్ధి పనుల నాణ్యతపై ధ్యాస లేదు

## కమిషన్లపైనే ఎక్కువ ధ్యాస

### కాగ్నా నదిపై నిర్మించిన వంతెనకు ఏర్పడిన పగుళ్లను పరిశీలన

### ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి

**తాండూరు అగస్టు 24(జనంసాక్షి):**గత ప్రభుత్వంలో అభివృద్ధి పనుల నాణ్యతపై ధ్యాస లేదని కమిషన్లపైనే ఎక్కువ ధ్యాస పెట్టారనిఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ఆరోపించారు. ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి యాలాల మండలంలోని పలు గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల ప్రారంబోత్సవకార్యక్రమాలకు హాజరవుతున్న నేపత్యంలోకాగ్నానది బ్రిడ్జి పై ఏర్పడిన రంధ్రంను పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో అభివృద్ధి పనుల నాణ్యతపై సరైన శ్రద్ధ చూపకుండా, కమిషన్లపైనే ఎక్కువ దృష్టి పెట్టారని ఆరోపించారు. కాగ్నా నదిపై నిర్మించిన వంతెనకు ఒకే ఏడాదిలో రెండు సార్లు పగుళ్లు ఏర్పడటం



అందుకు నిదర్శనమని అన్నారు. ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ, వంతెనకు అవసరమైన మరమ్మతులు, నాణ్యతా ప్రమాణాలపై సంబంధించి తగిన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మద్యం తాగి బండి నడిపితే కటకటాలకే

- **ఇబ్రహీంపట్నం ఏసీపి కేపీవీ రాజు**
- **రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి**

**రంగారెడ్డి ఆగస్టు 24(జనంసాక్షి):** మద్యం సేవించి వాహనాలు నడిపితే ప్రాణాలకే కాదు, కుటుంబాల భవిష్యత్తుకే ప్రమాదం ముంచుకొస్తుందని ఇబ్రహీంపట్నం ఏసీపీ కేపీవీ. రాజు హెచ్చరించారు. ఇబ్రహీంపట్నం ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో పట్టుబడిన వాహనదారులు, వారి కుటుంబ సభ్యులకు సోమవారం ప్రత్యేక కౌన్సెలింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మద్యం సేవించి వాహనం నడపడం వల్ల డ్రైవింగ్‌పై నియంత్రణ, ఏకాగ్రత, నిర్ణయాలు తీసుకునే సామర్థ్యం క్రమంగా తగ్గిపోతుందని తెలిపారు. మద్యం మత్తులో జరిగే రోడ్డు ప్రమాదాల కారణంగా తప్పు చేసినవారితో పాటు ఎలాంటి సంబంధం లేని అమాయకులు కూడా ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వాహనం నడిపే ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్ , రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ ,ఇన్సూరెన్స్ వంటి చెల్లుబాటయ్యే పత్రాలను తప్పనిసరిగా వెంట ఉంచుకోవాలని సూచించారు. అనుకోని ప్రమాదాలు జరిగినప్పుడు చెల్లుబాటు అయ్యే బీమా ఎంతో ఆసరాగా ఉంటుందని వివరించారు.ద్విచక్ర వాహనదారులు విధిగా హెల్మెట్ధరించాలని సూచించారు. కార్లలో




ప్రయాణించే వారు సీట్ బెల్ట్ వాడాలని గుర్తుచేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ వాహనాలను తప్పు మార్గంలో నడపవద్దని, అతివేగంగా వెళ్లకుండా వేగ పరిమితులను ఖచ్చితంగా పాటించాలని హెచ్చరించారు.ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను తూచా తప్పకుండా పాటిస్తూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఏసీపీ కోరారు. డ్రంక్ అండ్ డ్రైవ్‌కు పూర్తిగా దూరంగా ఉంటూ, తమ ప్రాణాలను కాపాడుకోవడంతో పాటు తోటి ప్రయాణికుల ప్రాణాలకు రక్షణగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ట్రాఫిక్ సిఐ జితేందర్ రెడ్డి తదితరులున్నారు.

## ఇజారా చిట్టంపల్లి తండాలో ఉచిత స్వయం ఉపాధి శిక్షణ అవగాహన సదస్సు

**మోమిన్ పేట ఆగస్టు 24,( జనం సాక్షి):**మోమిన్ పేట మండలంలోని ఇజారా చిట్టంపల్లి తండాలో నిరుద్యోగ యువత మరియు మహిళల ఆర్థిక సాధికారత కోసం భారత ప్రభుత్వ గ్రామీణ అభివృద్ధి మంత్రిత్వ శాఖ మార్గదర్శకాలతో, 'స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణా సంస్థ' ఆధ్వర్యంలో ఉచిత స్వయం ఉపాధి శిక్షణపై అవగాహన సదస్సును నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఉత్సాహపూరిత వాతావరణంలో జరిగింది. ప్రముఖుల సందేశాలు:గ్రామ సర్పంచ్ వందన విజయ్ మాట్లాడుతూ.. "యువత మరియు మహిళలు ఆర్థికంగా స్థిరపడినప్పుడే కుటుంబం, తద్వారా గ్రామం అభివృద్ధి చెందుతాయి. ఎస్.బి.ఐ ఆర్ సెటి వారు మన తండాలో యువత కోసం ఉచితంగా అందిస్తున్న ఈ శిక్షణా అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని స్వయం సమృద్ధి సాధించాలి" అని పిలుపునిచ్చారు. ఎస్.బి.ఐ ఆర్ సెటి డైరెక్టర్ శ్రీ మహ్మద్ అలీ ఖాన్ మాట్లాడుతూ.గ్రామీణ ప్రాంతాల్లో నిరుద్యోగ యువతలో ఉన్న నైపుణ్యాలను వెలికితీసి వారికి ఉపాధి మార్గాలు చూపడమే మా సంస్థ ప్రధాన లక్ష్యం. ఇందులో భాగంగా సెప్టెంబర్ 7వ తేదీ నుండి సి.సి.టి.వి ఇన్‌స్టాలేషన్ మరియు సర్వీసింగ్ పై ప్రత్యేక శిక్షణా బ్యాచ్‌ను ప్రారంభించనున్నాము. శిక్షణ పూర్తి చేసుకున్న ప్రతి ఒక్కరికీ సర్టిఫికెట్ తో పాటు, బ్యాంకుల ద్వారా రుణ సదుపాయం కల్పించి వారు సొంతంగా ఉపాధిని ప్రారంభించేలా సంస్థ తరపున పూర్తి అండదండలు అందిస్తాం" అని భరోసా ఇచ్చారు.కార్యక్రమంలోని ఇతర ముఖ్య అంశాలు:



నైపుణ్య శిక్షణ: సెప్టెంబర్ 7 నుండి ప్రారంభమయ్యే సీసీటీవీ సీసీటీవీ శిక్షణతో పాటు, మహిళలు ఇంటి వద్దే ఉంటూ ఆదాయం సమకూర్చుకునేలా కుట్టు శిక్షణ, మగ్గం వర్క్, బ్యూటీ పార్లర్ తదితర కోర్సుల్లో కూడా సంస్థ ఉచితంగా శిక్షణను అందించనుంది.ఉచిత వసతి ఉ ధృవీకరణ పత్రాలు: శిక్షణా కాలంలో అభ్యర్థులకు ఉచిత భోజన, వసతి సదుపాయం కల్పించబడుతుంది. శిక్షణను విజయవంతంగా పూర్తి చేసుకున్న వారికి ఎం ఓ ఆర్ డి మరియు ప్రభుత్వ గుర్తింపు పొందిన సర్టిఫికెట్లను అందజేయనున్నారు.విశేష స్పందన: ఈ అవగాహన సదస్సుకు తండాలోని మహిళలు, యువతీ యువకులు విశేష సంఖ్యలో హాజరై తమ ఆసక్తిని కనబరిచారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ వందన విజయ్, ఆర్ సెటి డైరెక్టర్ శ్రీ మహ్మద్ అలీ ఖాన్, ఇతర స్థానిక ప్రజాప్రతినిధులు, వార్డు సభ్యులు, ఎస్.బి.ఐ ఆర్ సెటి శిక్షకులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యార్థుల ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలు వెంటనే చెల్లించాలని వినతి

**బొంరాస్ పేట, ఆగస్టు 24 (జనం సాక్షి):** విద్యార్థుల ఫీజు రియంబర్స్ మెంట్ బకాయిలు వెంటనే చెల్లించాలని కోరుతూ బిజెపి, ఏబీవీపీ ఆధ్వర్యంలో సోమవారం డిప్యూటీ తహసిల్దార్ చాంద్ పాషాకు మండల బిజెపి పార్టీ అధ్యక్షులు ఉప్పరి జగదీశ్వర్ సాగర్ వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి లడాయి పేరుతో రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రామచంద్రరావు రెండు రోజులపాటు నిర్వహిస్తున్న నిరాహార దీక్షకు




మద్దతుగా కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు సతీష్ కుమార్, శ్రీను,అనిల్ నాయక్, ఏబీవీపీ కార్యకర్తలు సిహెచ్.కార్తీక్,ఆర్. కార్తీక్,రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

# పేదల సొంతింటి కల సాకారం

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అనుమల్ల రమేష్



**కేశంపేట, ఆగస్టు 24 (జనం సాక్షి ) :** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంతో నిరుపేదల సొంతింటి కల సాకారం అవుతుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అనుమగల్ల రమేష్ అన్నారు. మండల పరిధిలోని నిర్దవెల్లి గ్రామంలో బైండ్ల పెంటమ్మకు చెందిన ఇందిరమ్మ ఇంటిని గ్రామ సర్పంచ్ భాస్కర్ గౌడ్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం నిరుపేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా అనేక పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా పేదలు సొంతంగా ఇంటిని నిర్మించుకోవడానికి భరోసా ఇస్తున్నారని అన్నారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహకారంతో మండలంలోని అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లను నిర్మించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి విజయ్ కుమార్, వార్డు సభ్యులు నాగరాజు, చంద్రయ్య, వెంకటమ్మ మల్లయ్య, నాయకులు జంగయ్య, రాజేందర్, ముత్యాలు, రామకృష్ణ, మల్లేష్, అజహార్, శివ, ఆంజనేయులు, రాజశేఖర్, భూషణ్ , అంజయ్య, జంగయ్య పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీల ఎన్నిక



**కేశంపేట ఆగస్టు 24 (జనం సాక్షి ):** మండల పరిధిలోని చౌలపల్లి, భోధునం పల్లి గ్రామాలలో ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జ్ చిర్ర శ్రీను మాదిగ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ నూతన గ్రామ కమిటీలను ఎన్నుకున్నారు. చౌలపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడిగా బచ్చలి కూర లక్ష్మయ్య, ఉపాధ్యక్షులుగా బి. మహేష్, ప్రధాన కార్యదర్శిగా జె.కృష్ణయ్య, జి. సాయి కుమార్, అధికార ప్రతినిధిగా బి.రమేష్ లు ఎన్నికయ్యారు. భోధునం పల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడిగా తుడుం వెంకటేష్, ఉపాధ్యక్షులుగా దయ్యాల యాదయ్య, ఉప కార్యదర్శిగా దోమ మహేష్ , ప్రధాన కార్యదర్శిగా తర్ర నరేందర్, కోశాధికారిగా తర్ర కుమార్, అధికార ప్రతినిధిగా తుడుం మల్లేష్, కమిటీ సభ్యులుగా టి. గణేష్, టి. లక్ష్మయ్య, డి. రాఘవేందర్, డి. కుమార్, టి. మహేష్ ఎన్నికయ్యారు.

## గురుకుల మహిళ డిగ్రీ కళాశాల విద్యార్థులకు సాంస్కృతిక పోటీల్లో తృతీయ బహుమతి



**శామీర్ పేట్, ఆగష్టు 24(జనం సాక్షి ):**ఉస్మానియా విశ్వవిద్యాలయంలో నిర్వహించిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలో భాగంగా జరిగిన సాంస్కృతిక పోటీల్లో టీజీఎస్‌డబ్ల్యూ ఆర్‌డీసీ విద్యార్థులు ప్రతిభ కనబరిచి తృతీయ బహుమతి సాధించారు. ఉస్మానియా విశ్వ విద్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఎన్‌సీసీ, ఎన్‌ఎస్‌ఎస్ పరేడ్‌లతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించినట్లు విశ్వవిద్యాలయం వెల్లడించింది. దేశభక్తి భావాలను ప్రతిబింబించేలా విద్యార్థులు ప్రదర్శించిన అద్భుతమైన నృత్య ప్రదర్శనకు న్యాయనిర్ణేతలు ప్రశంసలు అందించారు. వారి ప్రతిభ, కృషి, సమష్టి ప్రదర్శనకు గుర్తింపుగా తృతీయ బహుమతి లభించింది.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఇష్రత్ మరియు వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వి. స్రవంతిలు విద్యార్థులను అభినందించి, వారి ప్రతిభను ప్రశంసించారు. అలాగే విద్యార్థులను ప్రోత్సహించి, కార్యక్రమానికి సమర్థవంతమైన మార్గదర్శకత్వం అందించిన ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ కె. అనితను అభినందించారు.ఈ విజయం కళాశాలకు గర్వకారణమని, విద్యార్థులు విద్యతో పాటు సాంస్కృతిక, సామాజిక కార్యక్రమాల్లోనూ చురుకుగా పాల్గొని మరిన్ని విజయాలు సాధించాలని ప్రిన్సిపాల్ ఆకాంక్షించారు.

# అతిథి అధ్యాపకుల పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం



**హయత్‌నగర్, ఆగస్టు 24 (జనం సాక్షి):**ప్రభుత్వ డిగ్రీ కళాశాల హయత్‌నగర్‌లో 2026--27 విద్యా సంవత్సరానికి అతిథి అధ్యాపకులుగా పనిచేయడానికి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వాని స్తున్నట్లు కళాశాల ప్రధానా చార్యులు డా. పి. సురేష్ బాబు తెలి పారు.సంబంధిత పీజీలో కనీసం 55 శాతం మార్కులు, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు 50 శాతం మార్కులు ఉండాలని తెలిపారు. నెట్, స్లెట్, సెట్, పి హెచ్ డి అర్హతలు కలిగిన వారికి, అలాగే డిగ్రీ కళాశాలలో బోధనానుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఉంటుందని పేర్కొన్నారు. డెయిరీ సైన్స్, పౌల్ట్రీ మేనేజ్‌మెంట్ విభాగంలో ఒక అతిథి అధ్యాపక పోస్టు ఖాళీగా ఉందని తెలిపారు. అర్హులైన అభ్యర్థులు తమ దరఖాస్తులను ఆగస్టు 27, 2026 సాయంత్రం 4.30 గంటలలోపు ప్రభుత్వ డిగ్రీ కళాశాల, హయత్‌నగర్ కార్యాలయంలో సమర్పించాలని కోరారు. అభ్యర్థుల ఎంపిక యూజీసీ మార్గదర్శకాలు, ప్రభుత్వ నిబంధనల ప్రకారం జరుగుతుందని ప్రధానాచార్యులు తెలిపారు.

# మహాధర్నాకు వెళ్తున్నాం

## టీజీజేఏసీ ఉద్యోగ సంఘాల నాయకులు

## జిల్లా అదనపు కలెక్టర్ కిరణ్మయి



**రంగారెడ్డి, ఆగస్టు 24 (జనంసాక్షి):**ఉద్యోగుల సమస్యల సత్వర పరిష్కారమే లక్ష్యంగా ఈ నెల 27న తలపెట్టిన భారీ మహా ధర్నా కార్యక్రమానికి అనుమతి ఇవ్వాలని టీజీజేఏసీ చైర్మన్ ఊటు యశ్వంత్ కోరారు. ఈ మేరకు అనుమతిని కోరుతూ రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ కిరణ్మయి, ఫ్యూచర్ సిటీ జాయింట్ కమిషనర్ హరిచందనలను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఉద్యోగులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను జిల్లా అధికారుల దృష్టికి తెచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రంగారెడ్డి జిల్లాలోని అన్ని వర్గాల ఉద్యోగుల సమస్యల పరిష్కారం ఉద్యమబాట పట్టామన్నారు. అన్ని భాగస్వామ్య సంఘాల మద్దతుతో ఈ మహా ధర్నాను చేపట్టినట్లు తెలిపారు. ప్రభుత్వం అధికారం చేపట్టి మూడేళ్లు పూర్తి కావస్తున్న తమ సమస్యలు పరిష్కరానికి నోచుకోవడం లేదన్నారు. తమకు ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదన్నారు. అందుకే శాంతియుతంగా ఈ ఆందోళనకు పిలుపునిచ్చామన్నారు. జిల్లా నలుమూలల నుండి ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీజీజేఏసీ నాయకులు శ్రీనివాసరావు, రంగయ్య, ఆనంద్ సింగ్, గోపాల్ నాయక్, వాణి శ్రీదేవి, అన్నపూర్ణ, తేజ, గౌస్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.ద

# కొత్తపేట బోనాల జాతరలో తొట్టెల కార్యక్రమం



**ఎల్బీనగర్ ఆగస్టు 24 (జనం సాక్షి):**చైతన్యపురి కొత్తపేట బోనాల జాతరలో భాగంగా చైతన్యపురి డివిజన్ మారుతీనగర్‌లో బొట్టు నిఖిల్ ఆధ్వర్యంలో నిర్వహించిన తొట్టెల కార్యక్రమంలో ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి తో కలిసి బీఆర్ఎస్ సీనియర్ నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు. అనంతరం న్యూ ఇందిరానగర్‌లో సాయి ఆధ్వర్యంలో నిర్వహించిన తొట్టెల కార్యక్రమంలోనూ పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో బీఆర్ఎస్ నాయకులు, కాలనీ సభ్యులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి పోటీల్లో గోల్డ్ మెడల్

## పీఎంశ్రీ జడ్పిహెచ్ఎస్ బొంరాస్ పేట విద్యార్థులు

## మండల విద్యాధికారి హరిలాల్



**బొంరాస్ పేట, ఆగస్టు 24 ( జనం సాక్షి):** మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన 5వ జాతీయ స్థాయి జూనియర్ కరాటే ,కింగ్ ఫూ పోటీలలో మండల కేంద్రంలోని పీఎంశ్రీ జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు చెందిన 8వ తరగతి విద్యార్థులు వి.అవంతి,టీ.సాధన సత్తా చాటి గోల్డ్ మెడల్ సాధించడం జరిగిందని మండల విద్యాధికారి హరిలాల్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వందలాది మంది విద్యార్థులు పోటీలో ఉన్న పాఠశాల విద్యార్థులు గోల్డ్ మెడల్ సాధించడం అభినందనీయమని,విద్యార్థులు చదువుతోపాటు ఆటల్లో రాణించాలన్నారు. సోమవారం పాఠశాల ఆవరణంలో కరాటే మాస్టర్ కరిముద్దీన్ ను శాలువాతో సన్మానించి విద్యార్థులకు మెమొంటోస్, సర్టిఫికెట్స్ అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు బాకారం మల్లయ్య,లక్ష్మీకాంతరావు,ప్రశాంత్ కుమార్,అనిల్ కుమార్,సుశీల,

# మాంబాపూర్ అభివృద్ధిని చూసి ఓర్వలేకనే విమర్శలు

## కళ్ళుండి చూడలేని అంధులు పీటర్ యాదయ్య ఫైర్



**పెద్దేముల్ ఆగస్టు 24 (జనంసాక్షి):** మాంబాపూర్ గ్రామంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకనే కొందరు కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని, వారు కళ్ళుండి చూడలేని అంధులని కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షులు పీటర్ యాదయ్య,ఉపాధ్యక్షులు జి.రాములు మండిపడ్డారు. మాంబాపూర్ గ్రామ అభివృద్ధి ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి వల్లనే జరిగిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండున్నర సంవత్సరాల కాలంలో ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి, చొరవతో మాంబాపూర్ లో రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, పారిశుద్ధ్యం వంటి కనీస మౌలిక వసతుల కోసం సుమారు 1 కోటి 15 లక్షల నిధులు వెచ్చించడం జరిగిందన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నామన్నారు.మంబాపూర్ గ్రామంలో గత రెండున్నరేళ్లలో చేసిన అభివృద్ధి పనులను వివరించారు.ఎస్సీ,కాలనీలో ఎస్ డి ఎఫ్, నిధుల నుండి అండర్ డ్రైనేజీకి 5 లక్షలు.6,7,వార్డులలో ఎన్ఆర్ఈజీఎస్ నిధుల నుండి 10 లక్షల సీసీ రోడ్లు,గోపాలకృష్ణ దేవాలయం దగ్గర ఎన్ఆర్ఈజీఎస్,నిధుల నుండి 5 లక్షల సీసీ రోడ్డు.5, 6 వార్డులలో ఎన్ఆర్ఈజీఎస్ నిధుల నుండి 20 లక్షలుసీసీ రోడ్లు.1, 2 వార్డులలో 15 లక్షల సీసీ రోడ్లు.3వ వార్డులో 4 లక్షల డి ఎం ఎఫ్ టి. నిధులతో డ్రైనేజీ9వ వార్డులో తాగునీటి కోసం 1 లక్ష. డి ఎంఎఫ్ టి.నిధులతో కొత్త బోర్ మోటార్లు.గ్రామ పంచాయతీ నూతన భవనానికి 20 లక్షలు, డ్వాక్రా మహిళల భవనానికి 10 లక్షలు-.పాఠశాల సైన్స్ గదికి టి జి ఈ డబ్ల్యూ ఐ డి సి, నిధుల నుండి 21 లక్షలు, ప్రహరీ గోడకు 3 లక్షలు మంజూరు చేయడం జరిగిందన్నారు.తాండూర్ అసెంబ్లీ నియోజకవర్గంలో మాంబాపూర్ కు మొట్టమొదటి ప్రాధాన్యత ఇచ్చి ఆదర్శ గ్రామంగా మొదటి విడతలోనే 328 ఇందిరమ్మ ఇండ్లను, మంజూరు చేసి ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అభివృద్ధి ప్రదాతగా నిలిచారన్నారు. పేదలకు 150 నూతన రేషన్ కార్డులు, ఆత్మీయ భరోసా కింద 84 మంది లబ్ధిదారులకు 6 వేల రూపాయల చొప్పున అందించడం జరిగిందన్నారు.బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి ఎమ్మెల్యే కృషి వర్ణనాతీతమని, ఈ అభివృద్ధి చూసి ఓర్వలేక మాట్లాడటం హాస్యాస్పదమని విమర్శించారు. బీఆర్ఎస్ నాయకులను నమ్మే స్థితిలో ప్రజలు లేరని, ప్రజలు అన్నీ గమనిస్తున్నారని అన్నారు. నిజానికి మాంబాపూర్ గ్రామ అభివృద్ధికి ఆటంకం బీఆర్ఎస్ నాయకులేనని, వారి ఉనికిని కాపాడుకునే ప్రయత్నంలో మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి, మెప్పు కోసం ఆడిన నాటకమే ఈ విమర్శలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు.మాజీ సర్పంచ్ లు నారాయణ, శ్రవణ్ కుమార్, నాయకులు శ్రీనివాస్, ఇబ్రహీం, ఖలీల్ మంగలి పాండు, అంజి, యేసు, విజయ్ కుమార్, చెన్నారం శ్యామ్, కుమ్మరి నర్సిములు, తేర్పతి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# నందివనపర్తిలో అక్రమ ఫామ్ ల్యాండ్‌పై చర్యలు తీసుకోవాలి

## యాచారం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేత




**యాచారం, ఆగష్టు 24(జనం సాక్షి ):**మండల పరిధిలోని నందివనపర్తి గ్రామంలో అనుమతులు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న అక్రమ ఫామ్ ల్యాండ్ వెంచర్‌పై చర్యలు తీసుకోవాలని కోరుతూ యాచారం మండల తహసీల్దార్ గురువారం ప్రజావాణి కార్యక్రమంలో వినతిపత్రం అందజేశారు. గ్రామానికి చెందిన పెరుమల్ల విక్రాంత్ తెలిపిన వివరాల ప్రకారం... నందివనపర్తి గ్రామ పరిధిలోని సర్వే నెంబర్ 581లో గతంలో 'శ్రీ భువి నేచర్ వ్యాలీ' పేరిట ఫామ్ ల్యాండ్ వెంచర్ ఏర్పాటు చేశారు. అయితే, సదరు యజమానులు ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా మరొక 5 ఎకరాల విస్తీర్ణాన్ని అదనంగా పొడిగించారని ఆయన ఆరోపించారు. ఎలాంటి నిబంధనలు పాటించకుండా అక్రమంగా రోడ్లు, డ్రైనేజీ పనులు నిర్వహిస్తూ వెంచర్లు చేస్తున్నారని, దీనివల్ల ప్రభుత్వ ఖజానాకు భారీగా గండి పడుతోందని వాపోయారు.ప్రభుత్వ నియమ నిబంధనలను ఉల్లంఘిస్తూ కొనసాగుతున్న ఈ అక్రమ ఫామ్ ల్యాండ్ నిర్మాణాలను తక్షణమే తొలగించాలని, దీనికి బాధ్యులైన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా తహసీల్దార్ కు విజ్ఞప్తి చేశారు.

# తాండూర్ డివిజన్ ముద్దు - హకింపేట్ డివిజన్ వద్దు

## బిఆర్ఎస్ వి జిల్లా అధికార ప్రతినిధి దత్తాత్రేయ రావు



**తాండూరు అగస్టు 24(జనంసాక్షి):**తాండూర్‌ను రెవెన్యూ డివిజన్‌గా కొనసాగించాలని, హకింపేట్ డివిజన్ ప్రతిపాదనను తాండూర్ ప్రజలపై బలవంతంగా రుద్దవద్దని బిఆర్ఎస్ వి జిల్లా అధికార ప్రతినిధి దత్తాత్రేయ రావు డిమాండ్ చేశారు.తాండూర్ నియోజకవర్గ ప్రజలకు అన్ని విధాలుగా అందుబాటులో, అతి చేరువలో ఉన్న తాండూర్ డివిజన్‌ను కొనసాగించాల్సిందేనన్నారు. హకింపేట్ చాలా దూరంలో ఉండటంతో ప్రజలు రెవెన్యూ సంబంధిత పనుల కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.తాండూర్ డివిజన్ ముద్దు... హకింపేట్ డివిజన్ వద్దు అంటూ ప్రజల అభిప్రాయాన్ని ప్రభుత్వం గౌరవించాలని కోరారు.అలాగే తాండూర్ ప్రభుత్వ ఆసుపత్రిని తరలించే యోచనలో ఉన్నారనే వార్తలపై స్పందిస్తూ, తాండూర్ ప్రజలకు వైద్య సేవల విషయంలో ఎలాంటి ఇబ్బంది కలగకుండా ప్రభుత్వం స్పష్టమైన హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. తాండూర్ ప్రభుత్వ ఆసుపత్రిని తరలించే ప్రయత్నం జరిగితే ప్రజలను, అన్ని వర్గాలను కలుపుకుని పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.తాండూర్ డివిజన్‌గా కొనసాగాలి... తాండూర్ ప్రజల హక్కులకు భంగం కలిగితే బిఆర్ఎస్ వి ఆధ్వర్యంలో ఉద్యమం తప్పదని హెచ్చరించారు.

# తెలంగాణ రైస్ మిల్లింగ్‌కు శాస్త్రీయ, పారదర్శక విధానం అవసరం

- ప్రభుత్వానికి 15 కీలక సిఫార్సులు
- తెలంగాణలో రైస్ మిల్లింగ్ భవిష్యత్తుపై రౌండ్ టేబుల్



**హైదరాబాద్, ఆగస్టు 24 (జనం సాక్షి):**తెలంగాణలో రైస్ మిల్లింగ్ రంగం భవిష్యత్తుపై హైదరాబాద్‌లో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో రంగం ఎదుర్కొంటున్న సమస్యలపై విస్తృతంగా చర్చించి, ప్రభుత్వానికి 15 కీలక సిఫార్సులు చేశారు. శాస్త్రీయ మిల్లింగ్ నిష్పత్తులు, వరి సేకరణ--నాణ్యత పరీక్షలు, కస్టమ్ మిల్డ్ రైస్ కార్యకలాపాలు, బియ్యం తరలింపు జాప్యం, పెండింగ్ ఖాతాలు, మిల్లింగ్ ఛార్జీలు, నిల్వ ఖర్చులు, డిఫాల్ట్‌లపై సమతుల్య చర్యలు వంటి అంశాలపై దృష్టి సారించారు. ప్రతి సీజన్‌లో ప్రతి వరి రకానికి శాస్త్రీయ పరీక్షలు నిర్వహించి వాస్తవ రికవరీ ఆధారంగా మిల్లింగ్ నిష్పత్తి నిర్ణయించాలని, సేకరణ, బియ్యం తరలింపు, ఖాతాల పరిష్కారాన్ని నిర్దిష్ట కాలపరిమితిలో పూర్తి చేయాలని సూచించారు. ప్రభుత్వ జాప్యంతో ఏర్పడే నిల్వ, అద్దె, రవాణా, నిర్వహణ ఖర్చులను ప్రభుత్వం భరించాలని, వరి స్వీకరణ సమయంలోనే తేమ, నాణ్యతను నమోదు చేసి ధ్రువీకరించాలని కోరారు. మిల్లింగ్ ఛార్జీలను విద్యుత్, కార్మిక, యంత్రాల నిర్వహణ, నిల్వ, రవాణా తదితర వాస్తవ వ్యయాలకు అనుగుణంగా పునసమీక్షించాలని సూచించారు. ఉద్దేశపూర్వక మోసం, అక్రమాలపై కఠిన చర్యలు తీసుకోవడంతోపాటు, ప్రభుత్వ జాప్యం లేదా ఇతర కారణాలతో ఏర్పడిన నిజమైన డిఫాల్ట్‌లను ప్రత్యేకంగా పరిశీలించాలని కోరారు. పాత నిజమైన కేసులకు ఒకేసారి పరిష్కార విధానం ఏర్పాటు చేయాలని, కస్టమ్ మిల్డ్ రైస్ ఒప్పందాన్ని సమగ్రంగా సవరించాలని విజ్ఞప్తి చేశారు. రైస్ మిల్లింగ్ రంగాన్ని బలోపేతం చేయడం రైతుల ప్రయోజనాలకు వ్యతిరేకం కాదని, బలమైన మిల్లింగ్ వ్యవస్థ రైతులకు మేలు చేస్తుందని సమావేశం పేర్కొంది. ప్రభుత్వానికి న్యాయం, మిల్లర్లకు న్యాయం, రైతులకు భద్రత అనే సమతుల్య విధానాన్ని అమలు చేయాలని కోరింది.సమావేశానికి సామాజిక-రాజకీయ వ్యాఖ్యాత సయ్యద్ రఫీ అధ్యక్షత వహించారు. మాజీ డీజీపీ ఎస్. గోపాల్ రెడ్డి, ఐపీఎస్ (రిటైర్డ్), భారత వైమానిక దళానికి చెందిన కెప్టెన్ సురేష్ రెడ్డి, పి.కె. ఝా, ఐఎఫ్ఎస్ (రిటైర్డ్), హైకోర్టు న్యాయవాదులు కె. వేణుమాధవ్, పి. దేవేందర్, కె. సాయి కృష్ణ పాల్గొన్నారు. సమావేశంలో మీడియా సమావేశాన్ని పాడి గణపతిరెడ్డి, రైస్ మిల్లర్ల సంక్షేమ సంఘం--తెలంగాణ రాష్ట్రం, నిర్వహించారు.

# శ్రీ చైతన్య యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

- యూనిఫామ్స్, పుస్తకాల పేరుతో వేలల్లో గుంజుతున్న వైనం
- గ్రామీణ ప్రాంతాల్లో బ్రాంచ్‌లను రద్దు చేయాలి సామ నిరంజన్




యాచారం ఆగస్టు 24(జనం సాక్షి ):కార్పొరేట్ విద్యాసంస్థల పేరుతో యాచారంలోని శ్రీ చైతన్య స్కూల్ యాజమాన్యం విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి యూనిఫామ్స్, పాఠ్యపుస్తకాల పేరిట వేల రూపాయలు వసూలు చేస్తూ తీవ్ర దోపిడీకి పాల్పడుతోందని తెలంగాణ జన సమితి రంగారెడ్డి జిల్లా జనరల్ సెక్రెటరీ సామ నిరంజన్ మండిపడ్డారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, స్కూల్ డ్రెస్సుల పేరుతో ఒక్కో విద్యార్థి వద్ద నుంచి రెండు జతల బట్టలకు ₹1,200 నుండి ₹2,000 వరకు అధికంగా దండుకుంటున్నారని ఆరోపించారు.బయట మార్కెట్‌లో ఈ రెండు జతల బట్టల ధర ₹1,000 కూడా ఉండదని, కానీ బెల్టులు, సాక్సులు, జీఎస్టీ ల నెపంతో అదనపు బిల్లులు వేస్తూ పేద తల్లిదండ్రుల నడుము విరుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 4వ, 5వ తరగతి చదువుతున్న ఇద్దరు పిల్లల యూనిఫామ్స్‌కే దాదాపు ₹4,000 పైగా ఖర్చయిందని, ఇప్పటికే అదే పిల్లల పుస్తకాల కోసం ₹20,000 వసూలు చేశారని తెలిపారు. అంతేకాకుండా, శ్రీ చైతన్య పేరుతో కాకుండా "నలంద సొసైటీ" పేరిట రశీదులు ఇస్తూ నిబంధనలకు తూట్లు పొడుస్తున్నారని దుయ్యబట్టారు.పాఠశాలల్లోనే పుస్తకాలు, బట్టల వ్యాపారం చేయడం వల్ల స్థానిక చిన్న తరహా బట్టల దుకాణదారులు, టైలర్లు ఉపాధి కోల్పోతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. పేరుకే కార్పొరేట్ స్కూల్స్ అయినప్పటికీ, గ్రామీణ ప్రాంతాల బ్రాంచ్‌లలో విద్య నాణ్యత మృగ్యమైందని విమర్శించారు. తక్షణమే విద్యాశాఖ అధికారులు స్పందించి, అధిక ధరలకు పుస్తకాలు, యూనిఫామ్స్ విక్రయించే చర్యలను అరికట్టాలని మరియు గ్రామీణ ప్రాంతాల్లో శ్రీ చైతన్య బ్రాంచ్‌లను నిషేధించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

# అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల మధ్య ప్రేమ, ఆప్యాయత, అనుబంధానికి రాఖీ


### ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి




**తాండూరు అగస్టు 24(జనంసాక్షి)**అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల మధ్య ప్రేమ, ఆప్యాయత, అనుబంధానికి రక్షాబంధన్ అని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు.తాండూరు పట్టణంలోని మల్ రెడ్డి పల్లిలో గల రాజయోగ కేంద్రంలో బ్రహ్మకుమారీ సమాజం వారి ఆధ్వర్యంలో నిర్వహించిన రక్షాబంధన్ కార్యక్రమంలో ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పాల్గొన్నారు..ఈ సందర్భంగా బ్రహ్మకుమారీ సోదరీమణులు ఎమ్మెల్యేకి రాఖీ కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రక్షాబంధన్ పండుగ అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల మధ్య ప్రేమ, ఆప్యాయత, అనుబంధానికి ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. సమాజంలో సోదరభావం, మానవతా విలువలు మరింత పెంపొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మకుమారీ సమాజం ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# విషపూరిత నీటి కాలుష్యం పై ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన రైతులు

### కంపెనీ మూసివేతకు చర్యలు చేపట్టాలి





**జిల్లేడ్ చౌదరిగూడ (జనం సాక్షి ):**దివ్య శక్తి పేపర్ మిల్ నుంచి విషపు నీరు రైతు పంట పొలాలలోకి ఇదువదంతో ప్రజావాణి లో రైతులు ఫిర్యాదు చేయడం జరిగింది రంగారెడ్డి జిల్లా కొందుర్గ్ మండల పరిధిలో దివ్య శక్తి పేపర్ మిల్ నుంచి రైతు బాలరాజు , జోసెఫ్ పొలంలోకి విషపు నీరు ఈదువడం జరిగింది రాసాయనలతో కూడిన విషపు నీరు పంటపొలాలకు పంపడంతో పంటలు పాడవుతున్నాయని పేర్కొన్నారు అదే కాకుండా బోర్ కె సింగ్ పైపుల ద్వారా భూగర్భ జల లోకి విషపు నీరు పంపిస్తున్నారు భూగర్భ జలాలు కూడా విషపూరితం కావడం తో రైతులు ఆందోళన చెందుతున్నారు కంపెనీ యజమాని పై అధికారులు చర్యలు తీసుకోకపోవడం విడ్డూరంగా ఉందని రైతులు వాపోయారు అదేవిధంగా కంపెనీ నుంచి పొగ విచ్చలవిడిగా వదలడంతో ప్రజలు పీల్చుకొని రోగాల బారిన పడుతున్నారు. అధికారుల కళ్ల ముందే ఇంత జరుగుతున్న నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారా నీ ప్రజలు మండిపడుతున్నారు . ఇలాంటి కంపెనీలు మూసేయాలని ప్రజావాణి కార్యక్రమం ద్వారా రైతు బాలరాజు, జోసెఫ్, ఫిర్యాదు చేయడం జరిగినది. ఫిర్యాదు స్వీకరించిన అధికారులు చర్యలు తీసుకుంటామని రైతులకు హామీ ఇచ్చారు.

# బ్రోకర్లను నమ్మొద్దు

### జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి

### ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**రంగారెడ్డి ఆగస్టు 24(జనంసాక్షి):**రంగారెడ్డి జిల్లాలో 22—ఎ జాబితాలో ఉన్న భూములు, భూ భారతి రికార్డులకు సంబంధించిన వ్యవహారాల్లో ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చంద్రారెడ్డి హెచ్చరించారు. భూముల రికార్డులను సరిచేస్తామని నమ్మబలుకుతున్న దళారులు, బ్రోకర్ల మాటలు విని మోసపోవద్దని ఆయన స్పష్టం చేశారు. జిల్లాలో కొంతమంది మధ్యవర్తులు, బ్రోకర్లు అమాయక ప్రజలను లక్ష్యంగా చేసుకుంటున్నట్లు తమ దృష్టికి వచ్చిందని అదనపు కలెక్టర్ తెలిపారు. "22—ఎ జాబితా నుంచి మీ భూములను తొలగిస్తాం.. భూ భారతి ద్వారా భూమిపై హక్కులు కల్పిస్తాం" అని మభ్యపెడుతూ.. ప్రజల నుంచి దళారులు డబ్బులు వసూలు చేస్తున్నట్లు సమాచారం అందుతోందన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో తమకు పలుకుబడి ఉందని, పనులు చేయిస్తామని చెప్పే ఎలాంటి వ్యక్తులకూ ప్రజలు డబ్బులు చెల్లించి మోసపోవద్దన్నారు. కొనుగోలు చేయబోయే భూమి సర్వే నంబర్, భూమి ప్రస్తుత స్థితిని పరిశీలించాలన్నారు. ఆ భూమి 22—ఎ జాబితాలో ఉందా లేదా అన్న వివరాలతో పాటు, భూ భారతి రికార్డులను చెక్ చేసుకోవాలిలన్నారు. చట్టపరమైన అంశాలను అధికారికంగా నిర్ధారించుకున్న తర్వాతే ముందడుగు వేయాలన్నారు. అనుమానాలుంటే తహసీల్దార్లను కలవాలన్నారు. భూములకు సంబంధించి ఎలాంటి సమస్యలు లేదా అనుమానాలు ఉన్నా.. నేరుగా సంబంధిత తహసీల్దార్ కార్యాలయాన్ని గానీ, ఇతర అధికారిక రెవెన్యూ కార్యాలయాలను గానీ సంప్రదించి స్పష్టత పొందాలని సూచించారు. ప్రజలు భూ వ్యవహారాల్లో అధికారిక విధానాలను మాత్రమే అనుసరించాలని, మధ్యవర్తులు, బ్రోకర్ల ద్వారా జరిగే అనధికారిక లావాదేవీలకు దూరంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు.

# భక్తులతో కిటకిటలాడిన చందిప్ప శివాలయం



**శంకర్ పల్లి, ఆగస్టు 24(జనం సాక్షి):**శ్రావణ సోమవారం సందర్భంగా మండలం మరియు మున్సిపల్ పరిధిలోని పలు వార్డులు గ్రామాలలోని శివాలయాలు ఓం నమశ్శివాయ హర హర మహాదేవ శంభో శంకర అనే శివనామస్మరణతో మార్మోగాయి.శంకర్పల్లి మున్సిపల్ పరిధిలోని చిన్న శంకర్పల్లి రాజరాజేశ్వరి స్వామి దేవాలయం, చందిప్ప లోని మరకత శివాలయం భక్తులతో కిటకిటలాడింది. ఉదయం తెల్లవారుజామున నాలుగు గంటల నుంచి స్వామివారి అభిషేకాలు ప్రత్యేక పూజలు ప్రారంభమయ్యాయి. శంకర్పల్లి మండలంలోని పలు గ్రామాలతో పాటు మున్సిపల్ పరిధిలోని పలు వార్డులు మరియు సమీప మండలాలతోపాటు హైదరాబాద్ మహానగరం నుంచి పెద్ద ఎత్తున భక్తులు మహిళలు పాల్గొన్నారు. అంతకుముందు మహిళలు కాలభైరవుని భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. శంకర్పల్లి పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త గండేటి స్వరూప శ్రీరాములు గౌడ్,బుల్కాపురం శ్రీశైలం రెడ్డి, కోనాపురం వడ్ల నరసింహ చారి, మందపాటి సత్యనారాయణ రెడ్డి, కృపానంద్(హైదరాబాద్) ఇంద్రసేన,అనూష్ ( చేవెళ్ల ) తదితరులు అన్నదానం నిర్వహించారు. అన్నదాతలకు ఆలయ కమిటీ నిర్వాహకులు స్వామి వారి శేష వస్త్రాలతో సత్కరించి స్వామి వారి చిత్రపటాలను బహుకరించారు.

# ప్రజావాణికి అధికారులు సమయపాలన పాటించాల్సిన అవసరం లేదా

**కర్పల్లి,ఆగస్టు 24 (జనం సాక్షి):**ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి అధికారులే తూట్లు పొడుస్తున్నారు. సామాన్యుల సమస్యలు తెలుసుకోవడానికి ప్రతి సోమవారం నిర్వహించే ఈ కార్యక్రమానికి అధికారులు సమయపాలన పాటించడం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రంగారెడ్డి జిల్లా శంకర్పల్లి మండల పరిషత్ కార్యాలయంలో ప్రతి సోమవారం ఉదయం 10 గంటలకు ప్రజావాణి నిర్వహించాలని నిబంధన.కానీ అధికారులు 11:00 గంటలకు అయిన రావడం లేదని ఫిర్యాదుదారులు వాపోతున్నారు.30 శాఖల అధికారులు హాజరు కావలసి ఉండగా 20 శాఖల అధికారులే హాజరు కావడం గమనార్హం. ప్రజావాణికి సమయపాలన పాటించని అధికారులపై జిల్లా కలెక్టర్ స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## ఎంపీఓ శ్రీకాంత్‌కు ఘన సత్కారం



**ధారూర్,ఆగస్టు24(జనంసాక్షి):**ధారూర్ మండలానికి నూతనంగా మండల పంచాయతీ అధికారి (ఎంపీఓ)గా శ్రీకాంత్ నియమితులు కావడం పట్ల హర్షం వ్యక్తమవుతోంది.ఈ సందర్భంగా మండల పరిధిలోని రుద్రారం గ్రామానికి ఆయన వచ్చిన సందర్భంగా గ్రామ సర్పంచ్ జి.ఉలెందర్ యాదవ్, గ్రామ పంచాయతీ కార్యదర్శి మైబూబ్ మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా నూతన ఎంపీఓ శ్రీకాంత్‌ను శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.మండలంలో గ్రామ పంచాయతీల అభివృద్ధి,ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా ఎంపీఓగా శ్రీకాంత్ తనదైన శైలిలో పనిచేస్తారని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.నూతన అధికారి రాకతో మండల పంచాయతీలకు మరింత ప్రోత్సాహం లభిస్తుందని గ్రామ సర్పంచ్,పంచాయతీ కార్యదర్శి పేర్కొన్నారు.

## చెంగిచెర్ల--మేడిపల్లిలో 100 సీసీ కెమెరాల ప్రారంభం



**బోడుప్పల్-(జనంసాక్షి):**"మీ సురక్ష" కార్యక్రమంలో భాగంగా "నేను సైతం 2.0" కార్యక్రమాన్ని సోమవారం మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్వహించారు. చెంగిచెర్ల--మేడిపల్లి ప్రాంతంలో ఏర్పాటు చేసిన 100 సీసీ కెమెరాలను మేడిపల్లి ఏసీపీ బి.మోహన్ కుమార్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏసీపీ మోహన్ కుమార్ మాట్లాడుతూ సీసీ కెమెరాల ఏర్పాటుతో ప్రాంతంలో నేరాల నియంత్రణకు మరింత అవకాశం ఉంటుందని తెలిపారు. అనుమానాస్పద వ్యక్తులు, వాహనాల కదలికలపై నిఘా పెట్టడంతో పాటు ప్రజల భద్రతను మరింత పటిష్టం చేయవచ్చన్నారు. కార్యక్రమంలో మేడిపల్లి సీఐ జలంధర్ రెడ్డి, ఎస్సై నర్సింగ్ రావుతో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పజావాణికి అధికారులు సమయపాలన పాటించాల్సిన అవసరం లేదా




**శంకర్పల్లి,ఆగస్టు 24 (జనం సాక్షి):**ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి అధికారులే తూట్లు పొడుస్తున్నారు. సామాన్యుల సమస్యలు తెలుసుకోవడానికి ప్రతి సోమవారం నిర్వహించే ఈ కార్యక్రమానికి అధికారులు సమయపాలన పాటించడం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రంగారెడ్డి జిల్లా శంకర్పల్లి మండల పరిషత్ కార్యాలయంలో ప్రతి సోమవారం ఉదయం 10 గంటలకు ప్రజావాణి నిర్వహించాలని నిబంధన.కానీ అధికారులు 11:00 గంటలకు అయిన రావడం లేదని ఫిర్యాదుదారులు వాపోతున్నారు.30 శాఖల అధికారులు హాజరు కావలసి ఉండగా 20 శాఖల అధికారులే హాజరు కావడం గమనార్హం. ప్రజావాణికి సమయపాలన పాటించని అధికారులపై జిల్లా కలెక్టర్ స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు చేరాలన్నదే ప్రభుత్వ లక్ష్యం

### పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి మోత్కూర్ లో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ



**దోమ ఆగష్టు 24 జనం సాక్షి:**దోమ మండల పరిధిలో ని మోత్కూర్ రైతు వేదికలో ఏర్పాటు చేసిన మండల స్థాయి సమీక్ష సమావేశానికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శాంతి కుమార్ హాజరయ్యారు.ఈ సందర్భంగా మండలంలోని అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, ప్రజలకు అందుతున్న సేవలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు.అనంతరం అధికారులు,ప్రజాప్రతినిధులు,స్థానిక నాయకులతో కలిసి అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల అధికారులు మాట్లాడుతూ,, రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను పారదర్శకంగా ప్రతి అర్హ కుటుంబానికి చేరవేయాలనే లక్ష్యంతో పనిచేస్తోందని పేర్కొన్నారు.స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా ప్రజలకు మెరుగైన, సులభమైన సేవలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు.ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని,ప్రతి అర్హ కుటుంబానికి ప్రభుత్వ పథకాల ఫలాలు పారదర్శకంగా చేరేలా రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని,గత ప్రభుత్వం ఒక్క కొత్త రేషన్ కార్డును కూడా మంజూరు చేయలేదని విమర్శించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కొత్త రేషన్ కార్డుల జారీతో పాటు కుటుంబాల్లో కొత్తగా అర్హత పొందిన సభ్యుల పేర్లను కూడా చేర్చే ప్రక్రియ చేపట్టామని తెలిపారు.ప్రభుత్వం చేపడుతున్న ప్రతి సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమం అర్హులైన ప్రతి లబ్ధిదారునికి చేరేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రజల సమస్యలను సకాలంలో పరిష్కరించి మెరుగైన సేవలు అందించాలని ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి అర్హులైన లబ్ధిదారునికి చేరేలా కృషి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మోత్కూర్ గ్రామ సర్పంచ్ కొత్తపేట ఆనంద్ కుమార్, ప్రజాప్రతినిధులు, మండల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు మోత్కూర్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# యువతే దేశ భవిష్యత్తు.. ప్రశ్నించే ధైర్యం పెంచుకోవాలి

### తీన్మార్ మల్లన్న

### విద్య, వైద్యానికి 40% బడ్జెట్ కేటాయించాలి



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగష్టు 24 (జనంసాక్షి):**యువత దేశ భవిష్యత్తుకు బలమైన పునాది అని, అన్యాయాలపై ప్రశ్నించే ధైర్యం ప్రతి యువకుడిలో ఉండాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధినేత, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పిలుపునిచ్చారు. విద్య, వైద్య రంగాలకు బడ్జెట్‌లో 40 శాతం నిధులు కేటాయించి, మొదటి తరగతి నుంచి ఉన్నత విద్య వరకు ఉచిత విద్య అందించడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు.మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఈసీఐఎల్‌లోని టీజీఐఐసీ గ్రౌండ్‌లో సోమవారం నిర్వహించిన "జెన్ జడ్ అడ్డా విత్ మల్లన్న" కార్యక్రమంలో తీన్మార్ మల్లన్న ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తెలంగాణ రాజ్యాధికార పార్టీ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు చక్రపాణి గౌడ్, యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ సింగం అరుణ్ పటేల్ ఆధ్వర్యంలో, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జి బందారపు నర్సయ్య గౌడ్ పర్యవేక్షణలో ఈ కార్యక్రమం జరిగింది.వర్షాన్ని సైతం లెక్కచేయకుండా వేలాది మంది విద్యార్థులు హాజరై విద్య, ఉపాధి, రిజర్వేషన్లు, స్కాలర్‌షిప్‌లు, రాజకీయాలపై మల్లన్నతో చిట్‌చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రైవేట్ విద్యా సంస్థల దోపిడీని అరికట్టేందుకు ఉద్యమం కొనసాగిస్తామని, ఆర్‌టీఈ-2009 చట్టం ప్రకారం పేద విద్యార్థులకు 25 శాతం ఉచిత సీట్లు అమలు చేసేలా ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామని తెలిపారు. కుల వివక్ష కొనసాగుతున్నంత కాలం రిజర్వేషన్లు అవసరమేనని, రిజర్వేషన్లు తొలగించాలంటే ముందుగా కుల వ్యవస్థ నిర్మూలన జరగాలని పేర్కొన్నారు. విద్యార్థుల స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల అంశాన్ని అసెంబ్లీలో బలంగా ప్రస్తావిస్తామని హామీ ఇచ్చారు. అదే విధంగా 2028 ఎన్నికల్లో ఆలేరు నియోజకవర్గం నుంచి తాను ఎమ్మెల్యేగా పోటీ చేస్తానని, ఉప్పల్ నియోజకవర్గం నుంచి టీఆర్‌పీ తరఫున చక్రపాణి గౌడ్ బరిలో ఉంటారని ప్రకటించారు. సెప్టెంబర్ 17 నుంచి రాష్ట్రవ్యాప్తంగా 14 వేల కిలోమీటర్ల పాదయాత్ర చేపట్టి రాజ్యాధికారం సాధించడమే లక్ష్యమని తెలిపారు. టీఆర్‌పీ ఎన్నికల గుర్తు "కత్తెర" అని, అవినీతి శక్తుల తోకలు కత్తిరించడానికే ఆ గుర్తును ఎంచుకున్నామని వ్యాఖ్యానించారు. కార్యక్రమం అనంతరం వివిధ కళాశాలలకు చెందిన ప్రతిభావంతులైన విద్యార్థులకు తీన్మార్ మల్లన్న చేతుల మీదుగా మెరిట్ అవార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, యువజన, విద్యార్థిలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# చెరువు కట్ట వెడల్పులో రైతులకు కన్నీళ్లు

### పొలాలకు మట్టి చేరకుండా సీసీ బెడ్ నిర్మించాలని రైతుల విజ్ఞప్తి

**కొడంగల్, ఆగస్టు 24 (జనం సాక్షి):** దౌల్తాబాద్ మండల కేంద్రంలోని పెద్ద చెరువు కట్టపై మలక్ భాషా దర్గా ఎదురుగా ఉన్న రైతుల పొలాల్లోకి వర్షపు నీటితో చెరువు కట్ట మట్టి కొట్టుకొచ్చి పేరుకుపోతుండటంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.వర్షం పడిన ప్రతిసారి చెరువు కట్ట అంచు కోతకు గురై, మట్టి వరి పొలాల్లోకి చేరుతోంది. దీంతో పంట పొలాల్లో మట్టి దిబ్బలు పేరుకుపోయి సాగుకు తీవ్ర ఆటంకం కలుగుతోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పెట్టుబడులు పెరిగిపోవడంతో ఇప్పటికే నష్టాల్లో ఉన్న రైతులకు ఈ సమస్య మరింత భారంగా మారిందన్నారు.ఈ సమస్యను సంబంధిత అధికారుల దృష్టికి, రోడ్డు కాంట్రాక్టర్లకు అనేకసార్లు తీసుకెళ్లినా గత రెండేళ్లుగా పరిష్కారం కాలేదని రైతులు తెలిపారు. సమస్యను అడిగిన ప్రతిసారి "చేద్దాం.. చేద్దాం" అంటూ కాలయాపన చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కావున సంబంధిత అధికారులు వెంటనే సమస్యను పరిశీలించి, ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి చెరువు కట్ట అంచున పొలాల వైపు సీసీ బెడ్ మంజూరు చేసి నిర్మాణం చేపట్టాలని రైతులు కోరుతున్నారు. వర్షపు నీటి ప్రవాహంతో చెరువు కట్ట కోతకు గురికాకుండా, పొలాల్లోకి మట్టి చేరకుండా శాశ్వత పరిష్కారం చూపాలని ప్రభుత్వానికి ,సంబంధిత అధికారులను రైతులు వేడుకుంటున్నారు.





# ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపనకు భూమి పూజ

**కుల్కచర్ల, ఆగస్టు 24 (జనం సాక్షి ):** కుల్కచర్ల మండల కేంద్రంలోని పోతుల గుట్టపైన 25 అడుగుల ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపన ఏర్పాటుకు సోమవారం స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, హిందూ బంధువులతో కలిసి పిఎసిఎస్ చైర్మన్ బొలసని భీమ్ రెడ్డి, స్థానిక సర్పంచ్ వర్వాళ్ళ అంజిలయ్య భూమి పూజ చేశారు. కుల్కచర్ల గ్రామానికి చెందిన ప్రముఖ దాత సుంకిరెడ్డి ప్రేమ్ ప్రకాష్ రెడ్డి, నరసింహారెడ్డి సహకారంతో ఈ విగ్రహ ఏర్పాటు జరుగుతుందని హిందూ బంధువులు తెలిపారు. అనంతరం విగ్రహ దాత సుంకి రెడ్డి ప్రేమ్ ప్రకాష్ రెడ్డి, నరసింహ రెడ్డిలకు హిందూ బంధువులు శాలువతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ 2 అధ్యక్షులు కర్రే భరత్ కుమార్, మండల అధ్యక్షులు గోపాల్ నాయక్, ఇంద్రమ్మ కమిటీ కన్వీనర్ సుంకిరెడ్డి కృష్ణ రెడ్డి, అడ్వకేట్ బాల ముకుందం, డైరెక్టర్ తమ్మల రామచంద్రయ్య, చెలిమిళ్ల ఆనందం, మాజీ సర్పంచ్ జోగు వెంకటయ్య గౌడ్,



వార్డ్ మెంబెర్ రజక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మోత్కూర్ వెంకటేష్ మలే కృష్ణయ్య గౌడ్, కంగారి ఆంజనేయులు, వార్డు సభ్యుడు వినోద్ కుమార్, రిపోర్టర్ చంద్రశేఖర్, కృష్ణయ్య, కొమ్ము శ్రీను,జె వెంకటయ్య, గ్రామ పెద్దలు,భక్తులు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

# బాచుపల్లి పరిధిలోని బోనాల కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

## కేపీ వివేకానంద

**నిజాంపేట్ ఆగస్టు 24 జనం సాక్షి:** సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ నిజాంపేట్ సర్కిల్ బాచుపల్లి లో కాసాని వీరేశ్ ముదిరాజు కాసాని సుధాకర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన శ్రావణమాసం బోనాల కార్యక్రమంలోరాజీవ్ గాంధీ నగర్ బాచుపల్లి డబుల్ బెడ్ రూమ్ దగ్గర బొల్లం నర్సింగరావు ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రావణమాసం బోనాల కార్యక్రమం లో శ్రీనివాస్ నగర్ లో శ్రీ వాసవి మాత సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన బ్లడ్ డొనేషన్ కార్యక్రమంలో అదేవిధంగా ప్రగతి నగర్ లో వసంత రెడ్డి వెంకట్రామిరెడ్డి ప్రారంభించి కేబీఆర్ స్పైసి చికెన్ షాప్ ఓపెనింగ్ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ శాసనసభ్యులు కేపీ వివేకానంద గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో నిజాంపేట్ సర్కిల్ బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రంగరాయ ప్రసాద్, మాజీ డిప్యూటీ మేయర్



ధనరాజ్ యాదవ్ ,నిజాంపేట సర్కిల్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ సాంబశివరెడ్డి,మాజీ కార్పొరేటర్ ఆగం రాజు,గాజుల సుజాత, మాజీ కోఆప్షన్ మెంబర్ సయ్యద్ సలీం ,చంద్రగిరి సతీష్,కెసిఆర్ వీరాభిమాన సంఘం అధ్యక్షులు జలగం చంద్రయ్య, దూసకంటి వెంకటేష్ కురుమూర్తి, అంజన్ కుమార్ ,రవీంద్రారెడ్డి, మల్లారెడ్డి, రాజు, సంగంనర్సింగ్ యాదవ్. నరేందర్ ,మహిళలు లలిత రెడ్డి,కృష్ణ ,పాల్గొనడం జరిగినది

# ప్రజావాణిలో ఇచ్చిన దరఖాస్తులు పరిష్కారం అయ్యేనా

**మర్పల్లి ఆగస్టు 24 (జనంసాక్షి)** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని ప్రతి సోమవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమం పై మండల ప్రజల్లో అసంతృప్తి వ్యక్తం అవుతుంది. తమ సమస్యల పరిష్కారం కోసం ప్రజలు దరఖాస్తులు సమర్పించుకున్నప్పటికీ వాటి పరిష్కారం పై స్పష్టత లేకపోవడంతో పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వచ్చేవి కొన్ని దరఖాస్తులే కానీ ఎక్కువగా రెవెన్యూ కు సంబంధించిన దరఖాస్తులే వస్తున్నాయి. వాటి పరిష్కారానికి సంబంధిత అధికారుల నుండి స్పష్టత రాకపోవడంతో మండల ప్రజలు ప్రజావాణి కార్యక్రమంపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో రెవెన్యూ 5, పోలీస్ 1, హౌసింగ్ 2, వాటర్ 1 మొత్తం 9 దరఖాస్తులు వచ్చాయని ఎంపీడీవో శాంతమ్మ తెలిపారు. వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులకు పంపారు. మండల ప్రజలు తమ సమస్యలను నేరుగా ప్రజావాణి కార్యక్రమంలో




దరఖాస్తు చేసుకోవాలని, వాటిని తక్షణమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మనోహర్ చక్రవర్తి, ఏవో శ్రీకాంత్, ఎంపీ ఓ శ్రీనివాస్, మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పెట్టుబడి పోయింది.. పంట పోయింది

## నకిలీ ఎరువులతో సుమారు 60 ఎకరాల్లో పంట నష్టం

## కోట మర్పల్లి రైతులు జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు

**మర్పల్లి ఆగస్టు 24 (జనంసాక్షి)** అసలే కాలం కలిసి రాక, ఎరువుల కొరతతో ఇబ్బందులు పడుతున్న రైతులకు నాణ్యత లేని ఎరువులు మరింత నష్టాన్ని మిగిల్చాయని కోట మర్పల్లి గ్రామానికి చెందిన రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎరువుల కొరతను ఆసరాగా చేసుకుని అధిక ధరలకు ఎరువులు విక్రయించారని, తాము కొనుగోలు చేసిన ఎరువులను పంటలకు వినియోగించిన అనంతరం పంటలు ఎదగలేదని రైతులు ఆరోపిస్తున్నారు. సుమారు 60 ఎకరాలకు పైగా పంట నష్టం వాటిల్లిందని పేర్కొన్నారు. కోట మర్పల్లి గ్రామానికి చెందిన పది మంది రైతులు ఈ విషయంపై వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. సీపీఎం నాయకుడు వై. సతీష్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ వినతిపత్రం అందజేశారు. మోమిన్ పెట్ మండలం సైదులాపూర్ గ్రామంలో నీ దుకాణం నుంచి కొనుగోలు చేసిన టీఎస్‌పీ ఎరువులను పత్తి, కంది, సోయా, మొక్కజొన్న తదితర పంటలకు వినియోగించామని, అయితే పంటలు సరిగా ఎదగలేదని రైతులు ఫిర్యాదులో పేర్కొన్నారు.రైతుల వివరాల ప్రకారం డప్పు అశోక్, డప్పు బందెయ్య 3.5 ఎకరాలు, టి. వాజిద్ 3 ఎకరాలు, నరసింహారెడ్డి 7 ఎకరాలు, వినయ్ కుమార్ 13 ఎకరాలు, హనుమంతు 3 ఎకరాలు, కాజా మియా 8 ఎకరాలు, పాషా 2 ఎకరాలు, జంగం



నర్సింహులు 2 ఎకరాలు, బేగరి వేణు 5 ఎకరాల్లో పంట నష్టం జరిగినట్లు తెలిపారు. ఈ వ్యవహారంపై పూర్తిస్థాయి విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని రైతులు కోరుతున్నారు. పంట నష్టం పరిహారం అందకపోతే తమ పరిస్థితి మరింత దయనీయంగా మారుతుందని, అప్పుల భారంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని రైతులు కన్నీటి పర్యంతమయ్యారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి నష్టపరిహారం అందించాలని, ఎరువుల వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి రైతులకు న్యాయం చేయాలని కోరుతున్నారు. లేదంటే ఆత్మహత్యమే శరణ్యమని రైతులు రోదిస్తున్నారు.

# పజావాణిలో 23 దరఖాస్తులు

## పరిష్కారానికి చర్యలు

## ఎంఎంసీ కమిషనర్ పి.వినయ్ కృష్ణారెడ్డి



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 24 (జనంసాక్షి):** మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పౌరుల సమస్యలను సత్వరంగా పరిష్కరించేందుకు శాఖల వారీగా చర్యలు చేపట్టాలని కమిషనర్ పి.వినయ్ కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 23 దరఖాస్తులు స్వీకరించినట్లు తెలిపారు. మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలు, వినతిపత్రాలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ప్రజావాణిలో అందిన దరఖాస్తుల్లో టౌన్ ప్లానింగ్ విభాగానికి సంబంధించి 19, ఇంజినీరింగ్ విభాగానికి సంబంధించి 4 దరఖాస్తులు ఉన్నట్లు వెల్లడించారు. అన్ని దరఖాస్తులను శాఖల వారీగా నమోదు చేసి, సంబంధిత అధికారులకు పంపించామని, వాటి పరిష్కారంపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తామని చెప్పారు. ప్రజలు తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కారం పొందేందుకు ప్రజావాణి ఒక సమర్థవంతమైన వేదికగా పనిచేస్తోందని పేర్కొన్నారు. ప్రజల నుంచి వచ్చే ప్రతి ఫిర్యాదును బాధ్యతాయుతంగా పరిశీలించి, సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. పారదర్శక, బాధ్యతాయుత, పౌర కేంద్రిత పాలన అందించడంలో మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ కట్టుబడి ఉందని కమిషనర్ స్పష్టం చేశారు.

# ప్రజావాణికి 53 ఫిర్యాదులు



**రంగారెడ్డి, ఆగస్టు 24 (జనంసాక్షి):** సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 53 ఫిర్యాదులు వచ్చాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారుల నుండి సమస్యలను జిల్లా అదనపు కలెక్టర్ కిరణ్మయి, అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి తో కలిసి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ కిరణ్మయి మాట్లాడుతూ.. ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.కాగా, ప్రజావాణికి రెవెన్యూ శాఖ26, ఇతర శాఖలు 27 చొప్పున ఫిర్యాదులు వచాయి. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి శారదా దేవి, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భౌరంపేట్‌లో ఘనంగా ఎస్.వి. కృష్ణారెడ్డి 59వ జయంతి వేడుకలు

**నిజాంపేట్ ఆగస్టు 25( జనం సాక్షి):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, దుండిగల్ సర్కిల్ పరిధిలోని భౌరం పేట్ గ్రామ మాజీ సర్పంచ్ స్వర్గీయ సాయి రెడ్డి వెం కట కృష్ణారెడ్డి 59వ జయంతి వేడుకలను సోమ వారం ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా



మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు కృష్ణారెడ్డి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, నాయకులు, యువకులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రాధాన్యం

### అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 24 (జనంసాక్షి):**ప్రజల సమస్యలను సత్వరం పరిష్కరించడమే జిల్లా యంత్రాంగం లక్ష్యమని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) విజయేందర్ రెడ్డి స్పష్టం చేశారు. సోమవారం జిల్లా సమీకృత కలెక్టరేట్ సముదాయం సమావేశ మందిరంలో నిర్వహించిన 'ప్రజావాణి' కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై, ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజావాణికి వచ్చే ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి, సంబంధిత శాఖల అధికారులకు సత్వర పరిష్కారం కోసం పంపుతున్నట్లు తెలిపారు. సమస్యల పరిష్కారంలో జాప్యం లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై ప్రజల నుంచి మొత్తం 75 దరఖాస్తులు అందాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి మాలతి, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పౌష్టికాహారంతో మెరుగైన విద్య

### సీఎం అల్పాహారం పథకాన్ని ప్రారంభించిన మున్సిపల్ చైర్‌పర్సన్



**చేవెళ్ల, ఆగస్టు 24 (జనంసాక్షి)** చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని 14వ వార్డులో ప్రభుత్వ పాఠశాలలో సీఎం అల్పాహారం పథకాన్ని సోమవారం మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమతా వెంకట్‌రెడ్డి ప్రారంభించారు. అనంతరం విద్యార్థులతో కలిసి ఆమె అల్పాహారం చేశారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ.. విద్యార్థులకు పౌష్టికాహారం అందించడం ద్వారా వారి ఆరోగ్యంతో పాటు విద్యాభ్యాసం కూడా మెరుగుపడుతుందని తెలిపారు. విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటేనే చదువుపై పూర్తి స్థాయిలో దృష్టి సారించగలరన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్యతో పాటు నాణ్యమైన అల్పాహారం అందించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కాసుల రాముగౌడ్, కౌన్సిలర్లు బండారి శైలజా ఆగిరెడ్డి, మద్దెల శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వరి పంటల్లో శిష్య రక్షణ పై రైతులకు అవగాహన



**తలకొండపల్లి ఆగష్టు24 (జనం సాక్షి):**రైతులు వ్యవసాయంలో సమగ్ర సస్యరక్షణ పద్ధతులను అవలంబించి అధిక దిగుబడులను పొందాలని మండల వ్యవసాయ అధికారిని రేణుక చక్రవర్తిని పేర్కొన్నారు.ఆత్మ పథకంలో భాగం గా తలకొండపల్లి మండలంలో సోమలవారం చంద్ర ధన,మెదక్ పల్లి,లింగరావుపల్లి గ్రామాల్లో వరి పంటల్లో సస్యరక్షణ పోషక యజమాన్యంపై క్షేత్ర అవగాహన కార్యక్రమం నిర్వహించారు.వ్యవసాయ అధికారులు సేంద్రీయ పద్ధతుల ప్రాముఖ్యతను రైతులకు తెలిపారు.రైతులకు ట్రైకోడెర్మా విరిడి,సూడోమోనాస్,సూక్ష్మ పోషకాలు ,మందు గుళికలను ఉచితంగా అందజేశారురసాయనిక ఎరువుల వినియోగాన్ని తగ్గించి పంటలు పండించాలని సేంద్రియ వ్యవసాయం ఆవశ్యకత రసాయన ఎరువులు వాడకుండా జీవామృతం ,ఘనాజీవామృతం వంటి కషాయాలు వాడి నాణ్యమైన దిగుబడి పొందవచ్చు అని రైతులకు అవగాహన కల్పించినట్లు తెలిపారు.రైతులు సేంద్రియ వ్యవసాయం వైపు మొగ్గు చూపాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఈఓలు శ్రీనాథ్,సుష్మిత, త్రిలోక్య, రైతులు తిరుపతి రెడ్డి,దర్వుల గణేష్,సురేందర్ రెడ్డి,తదితరులు ఉన్నారు.

# ప్రజావాణికి తగ్గిన ఫిర్యాదులు

## సమస్యలు పరిష్కారం కావడం లేదని ప్రజల అసంతృప్తి



**మల్కాజిగిరి ఆగస్టు 24 (జనం సాక్షి):**మల్కాజిగిరి జోనల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి ఫిర్యాదులు నామమాత్రంగానే వచ్చాయి. జోనల్ కమిషనర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మొత్తం 16 ఫిర్యాదులు మాత్రమే నమోదయ్యాయి. ప్రతి వారం సగటున 25 నుంచి 30 వరకు ఫిర్యాదులు వచ్చేవి, ఇందులో టౌన్ ప్లానింగ్ ఫిర్యాదులు ఎక్కువగా ఉండేవి, ఈవారం ప్రజల రాక తగ్గింది.గతంలో ఇచ్చిన వినతులకు సరైన పరిష్కారం లభించడం లేదన్న అసంతృప్తితోనే అర్జీదారులు ప్రజావాణికి దూరంగా ఉంటున్నారనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ప్రజల తాకిడి తగ్గడంతో అధికారులు ఎక్కువ సమయం ఖాళీగా గడపాల్సి వచ్చింది.కీసర 07,మల్కాజిగిరి 04,మౌలాలి 04,బోయిన్‌పల్లి 01ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ ఫిర్యాదులను స్వీకరించి సమీక్షించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, త్వరితగతిన పరిష్కారం చూపేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ జకియా సుల్తానా, సూపరింటెండింగ్ ఇంజనీర్ లక్ష్మణ్, అసిస్టెంట్ సిటీ ప్లానర్ వి.బి. శ్రీనివాస్, డీఈఈలు ఈ. లౌక్య, కవిత, అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ అజయ్, యుబిడి డిప్యూటీ డైరెక్టర్ బి. శ్రీధర్ రావు, సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ డీఈఈ ప్రశాంతి, వెటర్నరీ అధికారి డా. టి. సంజయ్, ఏఎంఓహెచ్ డా. కె. మంజుల తదితరులు పాల్గొన్నారు.

# పద్మావతి సేవలు అభినందనీయం: ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

## ఉప్పల్ జడ్పీహెచ్ఎస్‌లో ఘనంగా పదవీ విరమణ సన్మాన కార్యక్రమం




**ఉప్పల్, ఆగస్టు 24, జనం సాక్షి :** ఉప్పల్ జడ్పీహెచ్ఎస్‌లో ఫిజికల్ డైరెక్టర్‌గా సేవలందించి పదవీ విరమణ పొందిన శ్రీమతి జి. పద్మావతిని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఘనంగా సన్మానించారు. సోమవారం పాఠశాల ఆవరణలో నిర్వహించిన పదవీ విరమణ సన్మాన కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై పద్మావతి సేవలను అభినందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడంతో పాటు పాఠశాల అభివృద్ధికి పద్మావతి అందించిన సేవలు అభినందనీయమన్నారు. ఫిజికల్ డైరెక్టర్‌గా బాధ్యతలు నిర్వహిస్తూ విద్యార్థులను క్రీడల వైపు ప్రోత్సహించి, వారిలో క్రమశిక్షణ, పట్టుదల, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు ఆమె చేసిన కృషి ప్రశంసనీయమని పేర్కొన్నారు.జెడ్‌పీహెచ్ఎస్ ఉప్పల్‌లో ఫిజికల్ డైరెక్టర్‌గా, ఉప్పల్ జోనల్ కార్యదర్శిగా పద్మావతి బాధ్యతలు నిర్వర్తించారని ఎమ్మెల్యే తెలిపారు. విద్యారంగానికి ఆమె చేసిన విశేష సేవలకు గుర్తింపుగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకోవడం గర్వించదగ్గ విషయమన్నారు. ఉద్యోగ జీవితంలో అంకితభావంతో పనిచేసిన పద్మావతి సేవలను ఎప్పటికీ గుర్తుంచుకుంటామని అన్నారు.పదవీ విరమణ అనంతరం పద్మావతి కుటుంబ సభ్యులతో ఆరోగ్యంగా, ఆనందంగా గడపాలని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆకాంక్షించారు. ఆమెకు భవిష్యత్తులో మరిన్ని సంతోషకరమైన రోజులు కలగాలని శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. అశోక్, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. పద్మావతిని ఘనంగా సన్మానించి, పదవీ విరమణ అనంతర జీవితానికి శుభాకాంక్షలు తెలిపారు.

# కార్యకర్తలే కాంగ్రెస్ పార్టీకి బలం

## తలకొండపల్లిలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం





**తలకొండపల్లి ఆగష్టు 24(జనంసాక్షి):**కార్యకర్తలే కాంగ్రెస్ పార్టీకి బలమని,భేదాభిప్రాయాలు లేకుండా సమిష్టిగా పనిచేసి ప్రభుత్వం అమలు పరుస్తున్న పథకాలను ప్రజలకు చేర్చి,వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేద్దామని కార్యకర్తలకు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పిలుపునిచ్చారు.కల్వకుర్తి నియోజకవర్గంలోని తలకొండపల్లి మండల కేంద్రంలో సోమవారం ఓ గార్డెన్ లో కాంగ్రెస్ పార్టీ మండల ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని ఇటీవల నూతనంగా ఎన్నికైన మండల అధ్యక్షులు కాసు శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేశారు..కాంగ్రెస్ కార్యకర్తలు ఆపదలో ఉంటే ఎప్పుడైనా తాను అండగా ఉంటానన్నారు.సీఎం రేవంత్‌రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం కల్వకుర్తిలో 1500 కోట్ల నిధులు ఖర్చు చేస్తోందన్నారు.మండల కమిటీలో పూర్తి బాడిని నియమించుకొని,అందరి సమన్వయంతో గ్రామస్థాయిలో నూతన కాంగ్రెస్ గ్రామ కమిటీలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.ప్రజల సమస్యలను తెలుసుకుంటూ,ప్రభుత్వ పథకాలను పార్టీ విధానాలను ప్రజల్లోకి ప్రతీ కార్యకర్త తీసుకువెళ్లాలని తెలిపారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధం కావాలని దిశా నిర్దేశం చేశారు.అంతకముందు నూతనంగా ఎన్నికైన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాసు శ్రీనివాస్ రెడ్డి,ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి,లను కార్యకర్తలు సాదరంగా ఆహ్వానించి శాలువా కప్పి,గజమాలతో సత్కరించారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షులు కాసు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీలోకి వచ్చిన అతి తక్కువ కాలంలోనే నా సేవలను గుర్తించి రాష్ట్ర అధిష్టానంఅవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పార్టీని మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తానన్నారు.మండల కమిటీని పటిష్టం చేయడంతో పాటు క్షేత్రస్థాయిలో పార్టీని,కమిటీలను ఏర్పాటు చేసి,వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కలిసికట్టుగా కార్యకర్తలు పనిచేసి మండలంలో కాంగ్రెస్ జెండా ఎగిరేద్దామని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు ఆయిళ్ల శ్రీనివాస్ గౌడ్,డిసిసి ప్రధాన కార్యదర్శి రఘు రాములు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నరసింహా,మాజీ మండల అధ్యక్షులు డోకూరు ప్రభాకర్ రెడ్డి,గుజ్జుల మహేష్,బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు రమాదేవి,ఏఎంసీ డైరెక్టర్లు చర్ల వెంకట్ రెడ్డి,అజీమ్,అంజయ్య గుప్తా,సీనియర్ నాయకులు మోహన్ రెడ్డి,భగవాన్ రెడ్డి,మ్యాక శ్రీనివాసరెడ్డి,శ్రీశైలం,జోగు రమేష్,ఆవాంఛ నరసింహారెడ్డి,బాల్ రెడ్డి,డేవిడ్ రేణురెడ్డి,పబ్బతి వెంకటయ్య,కాకి కృష్ణ,జుట్టు తిరుపతి,సర్పంచులు రామకృష్ణ యాదవ్, రమేష్ ,నాయకులు విష్ణుగౌడ్,ప్రదీప్ రెడ్డి,మేరిగా గోపాల్,రవికిరణ్ రెడ్డి,భాస్కర్ రెడ్డి,యాదయ్య,రాజేందర్ నాయక్ ,ఆరిఫ్, చెన్న కేశవులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటిగ్రేటెడ్ మార్కెట్ పనులను వెంటనే పున:ప్రారంభించాలి

## మాజీ చైర్మన్ చంద్రారెడ్డి




**కీసర, ఆగష్టు 24 (జనంసాక్షి) :** శిల్పానగర్‌లో రూ. 4.5 కోట్లతో చేపట్టిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణ పనులను వెంటనే పునఃప్రారంభించాలని నాగారం మున్సిపల్ మాజీ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం మల్కాజిగిరి మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. నాగారం డివిజన్-5లో శిల్పానగర్ ప్రాంతంలో ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని సుమారు రూ. 4.5 కోట్ల వ్యయంతో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణ పనులు ప్రారంభించినట్లు కౌకుంట్ల చంద్రారెడ్డి తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో రూ. 1.50 కోట్ల విలువైన పనులు పూర్తి చేసి, వాటికి సంబంధించిన బిల్లులు కూడా డ్రా చేసుకున్నారని పేర్కొన్నారు. అయితే మిగిలిన పనులు ప్రభుత్వం మారిన అనంతరం నిలిచిపోయాయని, ఇప్పటివరకు ఎలాంటి పురోగతి లేకపోవడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మార్కెట్ నిర్మాణం పూర్తయితే వ్యాపారులు, వినియోగదారులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని చెప్పారు. నిలిచిపోయిన పనులను వెంటనే పునరుద్ధరించి, మార్కెట్ నిర్మాణాన్ని పూర్తి చేయాలని కోరుతూ మల్కాజిగిరి మున్సిపల్ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి కి వినతిపత్రం సమర్పించినట్లు తెలిపారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాగారం మాజీ జెడ్పీటీసీ మునిగంటి సురేష్, మాజీ కౌన్సిలర్ బిజ్జా శ్రీనివాస్ గౌడ్, నక్క కిశోర్ గౌడ్, రామక్కపేట రవీందర్ రెడ్డి, సర్వరాజు గౌడ్, బీజేపీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# పుట్టినరోజుకి కొత్త కానుక.. రెండు మొక్కలు

- ప్రతి కుటుంబం పచ్చదనానికి ఓ అడుగు వేయాలి
- నాటిన మొక్కల సంరక్షణ అందరి బాధ్యత : చామ విజయశేఖర్‌రెడ్డి
- ఆది తిరుమల నగర్ కాలనీలో వన మహోత్సవం

**హయత్ నగర్ (జనంసాక్షి) :** కుంట్లూరు ఆది తిరుమల నగర్ కాలనీలో సోమవారం వన మహోత్సవ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి కాలనీవాసులందరూ మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కాంగ్రెస్ సీనియర్ నాయకులు చాలా విజయ శేఖర్ రెడ్డి అదేవిధంగా మున్సిపల్ మేనేజర్ శ్రీనివాస్ కాలనీ అధ్యక్షులు మరియు కాలనీ కమిటీ సభ్యులు అందరూ కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు చామ విజయ శేఖర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని అదేవిధంగా కాలనీలోని ప్రతి ఒక్క కుటుంబ సభ్యుడు తమ జన్మదిన పురస్కరించుకొని రెండు మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా కాలనీలో మొక్కలు నాటిన అనంతరం వాటి సంరక్షణ బాధ్యత కూడా కాలనీ కమిటీ సభ్యులు అదేవిధంగా మున్సిపల్ సిబ్బంది తీసుకోవాలని దానిపై ప్రత్యేక శ్రద్ధ వహించి వాటిని కాపాడాలని తెలియజేశారు. మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ మేనేజర్ శ్రీనివాస్ మాట్లాడుతూ మొక్కలను సంరక్షించే బాధ్యత కాలనీవాసులతో పాటు మేము కూడా మున్సిపల్ సిబ్బంది గా ఈ బాధ్యత తీసుకుంటామని తెలుపుతూ అందరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆది తిరుమల నగర్ కాలనీ అధ్యక్షులు మాదారపు అశోక్, ఉపాధ్యక్షులు దోమకొండ శ్రీనివాస్, కార్యదర్శి వీరవల్లి శ్రీనివాస్, జనరల్ సెక్రెటరీ లింగస్వామి, కాలనీ సభ్యులు దుర్గాప్రసాద్, ప్రభాకర్, అన్వర్, శంకర్, బాలసుబ్రమణ్యం, సోమయ్య, రవి, మనసాని కాలనీ అధ్యక్షులు రెడ్డి వీర్రాజు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.











# హయత్‌నగర్ సర్కిల్‌లో సమగ్ర క్షేత్రస్థాయి తనిఖీ

**ఎంఎంసీ కమిషనర్ టి. వినయ్ కృష్ణారెడ్డి**
**పారిశుద్ధ్యం, సిఅండ్‌డి వ్యర్థాలు, రోడ్డు మార్జిన్లు, పార్కింగ్ ఉల్లంఘనలపై కఠిన ఆదేశాలు**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 24 (జనంసాక్షి):** హయత్‌నగర్ సర్కిల్‌ను పరిశుభ్రంగా, పచ్చదనంతో, మెరుగైన పౌర సదుపాయాలతో తీర్చిదిద్దేందుకు అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని ఎంఎంసీ కమిషనర్ టి. వినయ్ కృష్ణారెడ్డి ఆదేశించారు. సోమవారం డిప్యూటీ కమిషనర్, డీఈ, ఈఈ, ఏఈ, టౌన్ ప్లానింగ్, యూబీడీ, రామ్‌కీ అధికారులు, సిబ్బందితో కలిసి ఆయన క్షేత్రస్థాయి తనిఖీ నిర్వహించారు. రోడ్డు మార్జిన్లు, ఖాళీ స్థలాల్లో పేరుకుపోయిన గ్రీన్ వేస్ట్‌ను వెంటనే తొలగించి ప్రాసెసింగ్ కేంద్రాలకు తరలించాలని యూబీడీ అధికారులను ఆదేశించారు. సిడిడి వ్యర్థాలను రోడ్లు, మార్జిన్లపై వేయకుండా అధీకృత ప్లాంట్లకు తరలించి రీసైక్లింగ్ చేయించాలని సూచించారు. ఓ హార్డ్‌వేర్ దుకాణం రోడ్డు మార్జిన్‌ను సామగ్రి నిల్వకు వినియోగిస్తున్నట్లు గుర్తించి వెంటనే తొలగించాలని ఆదేశించారు. భవనంలోని పార్కింగ్ స్థలాన్ని వాణిజ్య, అద్దె అవసరాలకు వినియోగిస్తున్న అంశంపై అనుమతులను పరిశీలించి నిబంధనల మేరకు చర్యలు తీసుకోవాలని టౌన్ ప్లానింగ్ అధికారులకు సూచించారు. చెత్త, అనధికార పార్కింగ్‌కు వినియోగిస్తున్న ఓపెన్ గ్రౌండ్‌లో చిన్నారుల ఆటస్థలం, వాకింగ్ ట్రాక్ ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. పార్కుల్లో పరిశుభ్రత, మొక్కల సంరక్షణ, పచ్చదనం పెంపుపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని యూబీడీ అధికారులకు సూచించారు.



వాణిజ్య సంస్థలు చెల్లుబాటు అయ్యే ట్రేడ్ లైసెన్సులు ప్రదర్శించి, ప్రతి ఏడాది సకాలంలో రెన్యువల్ చేసుకునేలా చర్యలు తీసుకోవాలని, నిబంధనలకు విరుద్ధమైన లైసెన్సులపై కఠిన చర్యలు తీసుకోవాలని కమిషనర్ స్పష్టం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యానికి తావులేకుండా క్షేత్రస్థాయి పర్యవేక్షణను బలోపేతం చేయాలని ఆదేశించారు.

# క్రమశిక్షణ, విలువలతోనే ఉన్నత భవిష్యత్

**నాగారం జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు రాములు** **బంగారు తల్లి ఫౌండేషన్ 'ప్రేరణ' కార్యక్రమం**




**కీసర, ఆగష్టు 24 (జనంసాక్షి) :** విద్యార్థులు చదువుతో పాటు మంచి విలువలు, క్రమశిక్షణను అలవర్చుకున్నప్పుడే జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోగలరని జిల్లా పరిషత్ నాగారం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పీసీ రాములు అన్నారు. బంగారు తల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన 'ప్రేరణ' కార్యక్రమంలో ఆయన విద్యార్థులకు మార్గనిర్దేశం చేశారు. జిల్లా పరిషత్ నాగారం ఉన్నత పాఠశాలలో బంగారు తల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రేరణ కార్యక్రమంలో విద్యార్థులతో ప్రధానోపాధ్యాయులు పీసీ రాములు ముఖాముఖి నిర్వహించారు. సమావేశ మందిరానికి విద్యార్థులు క్రమపద్ధతిలో రావడం, క్రమశిక్షణతో వ్యవహరించడం అభినందనీయమన్నారు. తల్లిదండ్రులు ఇచ్చే పాకెట్ మనీని ఎలా వినియోగిస్తున్నారనే ప్రశ్నకు విద్యార్థులు బస్సు చార్జీలు, స్టేషనరీ కొనుగోళ్లకు ఉపయోగిస్తున్నట్లు చెప్పడం సంతోషకరమన్నారు. యూనిఫాం అనేది కేవలం దుస్తులు కాదని, సమానత్వం, క్రమశిక్షణకు ప్రతీక అని వివరించారు. శిక్ష, శిక్షణ మధ్య తేడాపై విద్యార్థులను ప్రశ్నించి వారి ఆలోచనా విధానాన్ని తెలుసుకున్నారు. పిల్లలు అల్లరి చేయడం సహజమేనని, కానీ చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను గౌరవించడం ద్వారా వ్యక్తిత్వ వికాసం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు కేవలం పాఠాలు చెప్పడానికే కాకుండా సమాజానికి మంచి పౌరులను అందించేందుకు కృషి చేస్తారని చెప్పారు. కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్లు, మెమెంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు రాజలక్ష్మి, అరవింద్ కుమార్, మాలోత్ నాయక్, వందన, కౌసల్య, వరమ్మ, రఘు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం తగదు

## పాలిటెక్నిక్ విషయంలో ఏకపక్ష నిర్ణయాలను వ్యతిరేకిస్తున్నాం

## బిఆర్ఎస్ సీనియర్ నేత పటేల్ కరుణాకర్

**తాండూరు అగస్టు 24(జనంసాక్షి)** పాలిటెక్నిక్ విషయమై విద్యార్థులకు ఇబ్బందులు కలిగించే విధంగా వ్యవహరించరాదని తాండూరు పట్టణ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పటేల్ కరుణాకర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎటువంటి చర్చలు లేకుండా ఏకపక్షంగా ఇలాంటి నిర్ణయాలు తీసుకోవడం సరికాదని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడరాదని హితవు పలికారు. పాలిటెక్నిక్ అంశంలో ప్రభుత్వం అనుసరిస్తున్న ఈ విధమైన వైఖరిని బిఆర్ఎస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని ఆయన స్పష్టం చేశారు. విద్యార్థుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని నిర్ణయాలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

